# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రైతుల పట్ల ఇదేనా చిత్తశుద్ధి? 2


అనంతపురము | సంపుటి:02 | సంచిక:167 | శనివారం | ఫిబ్రవరి 22, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




## మీ ఇళ్లు బాగున్నాయి రావచ్చా.. మీ ఇంటిని నా ఇంటి కంటే బాగా చూసుకొంటా..

# అబ్బే, నా ఇల్లు గబ్బుకోడుతోంది..

-ఇది నా ఛాలెంజ్.. నీఇంటిని ఒం..నుకూడా మార్చేస్తా...

-ఇది వాడి క్యాప్సన్...ఆఇంటి దిక్కు ఉన్న లేకున్నా సరే...

-ఇంటిపై ...ఆ ఒం...పై కన్ను బడిందా ఇక సెల్ఫీలు ఉంటాయి..

-ఆ సెల్ఫీలు కూడా అంగీకారమో,అహంకారమో తెలియదు ..

-పగలు పాకీ పనులు ..రాత్రి మత్తెక్కి తిక్క కూతలు...

-గ్లాసు పెగ్ కోసం ఇళ్ల పరువు తీస్తున్నా....ఇక ఇక లు పక పకలు..

-ఎవరింటి బాగోతం అయితే భలే భలే..

-అదే వారింటి బాగోతం అయితే వామ్మో ఆ భూతులే వేరు..

-ఇది ఒక బ్రతుకుదెరువుగా మార్చుకుంటుంటే..

-పేరుకే పెద్ద హోదా... చేసేది చీఫ్ పనులు..

-ఈ చీఫ్ పనులుకే ఛాలెంజింగ్ పేరా..

-దేనికీ ఛాలెంజింగ్...పనికిమాలిన పనులకా..

-ఏమిరా ఈ బ్రతుకులు... ఎందుకురా ఈ దిగజారుడు ..

-ఇంకెన్ని ఇళ్లను వీధిలోకి ఈడ్చుతారో..

-కాలం వీరి ఇల్లను కూడా గుల్ల చేయక పోదా...

-భూతు బంగ్లాలో భూతు పురాణాల భాగోతం బట్టబయలయ్యేదెన్నడో...

-వీరి బ్రతుకులు మారేదెన్నడో...

"అర్థాతురాణాం నగురుర్నబంధు:, కామాతురాణాం నభయం నలజ్జా !విద్యాతురాణాం నసుఖం ననిద్రా, క్షుధా తురాణాం నరుచిర్నపక్వం !!అంటే ....ధనాశాపరులకు గురువు, బంధువుల పట్టింపు లేదు, కామం కళ్ళకెక్కిన వాడికి భయమూ, సిగ్గు ఉండదు.

మిగతా 2లో




# రేషన్ దోచేస్తున్న దొంగలు దొరకరా..?

-కోటా బియ్యం కొట్టేస్తుంటే కట్టడి చేయలేరా..

-సింగ్ నగర్ లో సంచులు మాయమవు తుంటే మౌనమే నా..

-పామర్రు కు పక్కాగా తరలి వెళ్తుంటే పట్టించుకోరా..

-ఆ ఇంద్రుడి లీలలు కనిపించలేదా ..

-ప్రసాదాల పంపిణీ బాగా జరుగుతోందా..

-నున్నలో కన్నం వేస్తుంటే కనిపించడం లేదా..

-ఆ రెడ్డి అంటే అంత భయమా..

-పేదలంటే అంతగా పట్టించుకోరా...

-దారి తప్పుతున్న రేషన్ ను దారిలో పేట్టలేరా..

-ఓ డి ఎస్ ఓ గారు మీ దారెటు..

పూర్తి వివరాలు వచ్చే సంచిక

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం

-శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వలసవెళ్లిన వ్యక్తి

-వెదురుబుట్టలు, విసనకర్రలు తయారు చేసి అమ్ముతూ ఉపాధి

-హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసన కర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది. ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని... తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమానిస్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించ డానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తాం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.




## ప్రపంచ దృక్పథం ఉన్న నేతలు అవసరం

### ఢిల్లీలో అంతిమ నాయకత్వ శిక్షణ సంస్థ (ఎస్ఎల్‌యు) సమ్మేళనంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : భారతీయ మనస్తత్వంతోనే అయినా ప్రపంచ దృక్పథం గల నేతల అవసరం వివిధ రంగాల్లో దేశానికి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉద్ఘాటించారు. ఢిల్లీలో అంతిమ నాయకత్వ శిక్షణ సంస్థ (ఎస్ఎల్‌యు) సమ్మేళనంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'భారతీయ దృష్టితో అంతర్జాతీయ మనస్తత్వంపై అవగాహనతో ముందుకు సాగే వ్యక్తుల అవసరం మనకు ఉంది' అని చెప్పారు. 'ప్రపంచ భావన. స్థానిక పెంపకం' ఉన్న వివిధ రంగాల్లో నాయకుల ఆవశ్యకత ఉందని ప్రధాని ఉద్ఘాటిస్తూ, అధికార యంత్రాంగంలోనైనా, వాణిజ్య రంగంలో లేదా ఏదైనా రంగంలో భారత జాతీయ లక్ష్యాన్ని ప్రతిబింబించే నాయకత్వం కావాలని అన్నారు.

మిగతా 2లో



## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు: రామ్మోహన్ నాయుడు

-ఢిల్లీలో కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ తో రామ్మోహన్ సమావేశం

-ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు

-శివరాజ్ సింగ్ కు రైతుల కష్టాలు తెలుసన్న రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిర్చి రైతుల అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. శివరాజ్ సింగ్ తో సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో సుదీర్ఘంగా చర్చించామని వెల్లడించారు.

మిగతా 2లో



## చేనేత ఉత్పత్తులపై ఏపీ-తమిళనాడు కీలక ఒప్పందం !

2



## పోలేపల్లి రేణుకమ్మ ఆలయంలో రేవంత్ రెడ్డి పూజలు

-వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

-రేణుకా ఎల్లమ్మ ఆలయ సందర్శన

-రేవంత్ రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ వర్గాలు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. దుద్యాల మండలం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రికి ఆలయ వర్గాలు ఎల్లమ్మ తల్లి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, జూపల్లి, దామోదర రాజనర్సింహ తదితరులు కూడా పాల్గొన్నారు.




## కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి

## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

ఇటీవల కుంభమేళాకు వెళ్లిన పవన్ కల్యాణ్

భార్య, కుమారుడితో కలిసి పుణ్యస్నానం చేసిన పవన్

మరో నటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి పోస్ట్



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

ఇతరులను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిపై కేసులు నమోదవు తున్నప్పటికీ... కొందరు మాత్రం తమ బుద్ధిని మార్చు కోవడం లేదు. తమకు నచ్చని వ్యక్తులపై అనుచిత పోస్టులు పెడుతూనే ఉన్నారు. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై హర్షవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఎక్స్ వేదికగా పెట్టిన పోస్ట్ కలకలం రేపుతోంది. కుంభమేళాలో తన భార్య అనా, కుమారుడు అకీరా నందన్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్,

మిగతా 2లో

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల

2

ప్రజాభూమి

## ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరు: కొల్లు రవీంద్ర



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తన తప్పులను ప్రశ్నిస్తామనే వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అసెంబ్లీకి రావడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర సంచలన ఆరోపణలు చేశారు. ఐ ప్యాక్ డ్రామాలను ప్రజలు నమ్మరని, ఛీ కొడుతున్నారని విమర్శించారు. గుడివాడ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... కిడ్నాప్ చేస్తే కేసులు పెట్టక ఏం చేస్తారని ప్రశ్నించారు. ప్రజలు రోడ్డు మీద నిలబెట్టినా...జగన్ ప్రవర్తనలో మార్పు లేదని మండిపడ్డారు. రాజకీయ స్వార్థానికే జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అబ్బే నా ఇల్లు గబ్బుకోడుతోంది..

మొదటిపేజీ తరువాయి
విద్యాపేక్ష కలవానికి సుఖము, నిద్ర ఉండదు. ఆకలిగొన్న వానికి రుచి గూర్చి, ఉడకటం గురించి ఆలోచన ఉండదని అర్థము. ఇక్కడ జరుగుతున్న ఇంటి గుట్టు బాగోతాలు తెలుసు కుంటే ఎందరి ఇళ్లను రోడ్డెకెక్కి స్తున్నారో అర్థమవుతుంది. ఇలాంటి నీచమైన మనస్తత్వం కలిగిన కొందరు చేస్తున్న చేస్తుంటే చూస్తున్న వారి వల్ల ఈ మానవ సమాజం నేరమయ సంఘటనలలో చిక్కుకుని వారి ఇళ్లను,ఒంటిని గుల్ల చేసుకుంటూ గుండెలు బాదుకుంటూ బ్రతకలేక... అలా అని తనువు చాలించ లేక బ్రతికున్న చచ్చిన చందాన బ్రతుకు బండిని కొనసాగిస్తున్న సందర్భాన్ని చూస్తే మనస్సు చలించిపోతుంది. ప్రాచీన కాల వేదాలు ఘోషిస్తున్నట్లు గా కామంతో కళ్ళుమూసుకుని పోయిన వాడికి సిగ్గు సరము ఉండదని అనడం ఎంత నిజమో హోదా ముసుగులో కొంపలు కూలుస్తూ ఇంటిని ఒంటిని కూడా నడి బజారులో పెట్టి నవ్వులపాలు చేస్తున్న హృదయ విధారకర సంఘటనలు బైటికీ వస్తుంటే స్త్రీ పుట్టుకకే ప్రమాదం రానుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ కథలోని సారంసం లోకి వెళితే... ఈ భూమి మీద ఉన్న అందమైన నగరాలలో ఒక నగరం అద్భుతంగా అభివృద్ధి చెందుతూ అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఆ నగరం అన్ని రకాలుగా అనుకులమైనది.అయితే ఆ నగరంలో అనేక ప్రాంతాల నుండి వచ్చిన వారు కాసేపు అలసట తీర్చుకొనేందుకు అందరి సహకారంతో ధర్మ సత్రం నిర్మిస్తే అది రాను రాను అధర్మ సత్రంగా తయారు కాబడి అక్కడ నిత్యం అనాధిగా జరుగుతున్న ఆకార్యక్రమాలకు అసలు సంబంధం లేని కొందరు చొరబడి వారి ఏలుబడి సాగిస్తున్నారు. వీరి ఎలుబడి ఎలా వుందంటే రైలు పట్టాల పై ఎంతో బరువుతో వెళ్తున్న గూడ్స్ రైలు లాంటి ఇళ్ల ను కూడా ఛిద్రం చేసేలా..ఏ ఇంటినైన ..ఆ ఇంటిలో ఉన్న దీపాలను ఆర్పేందుకు కూడా అర క్షణం ఆలస్యం కాకుండా చేయడానికి సిద్ధపడే మనుషుల రూపంలో ఉన్న మానవ మృగాలు ఉంటాయి. ఇవన్నీ కూడా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భూతుబంగ్లాగా తయారు కాబడిన ఆ అధర్మ సత్రం కేంద్ర బిందువు కావడం అక్కడికి వచ్చే వారు చేసుకున్న మహాపాపం గా భావించాలి.

ఈ అధర్మ సత్రం లో అనేక సంవత్సరాలు గా అనేక కార్యక్రమాలు జరుగుతున్న ఇళ్లను గుల్ల చేసే కార్యక్రమాలు ఉన్న ఈ స్థాయిలో లేకపోయాయని ఆ అధర్మ సత్రం చుట్టు తిరుగున్న కొందరి మాటలబట్టి తెలియవస్తుంది.ఈ నేపద్యంలో ఒక మానవ మృగం అక్కడికి ప్రవేశించి తనకు ఉన్న హోదా,మాయమాటలు ఇంకా మత్తెక్కించే విధానాలు చూపించి అక్కడ ఒక స్థావరం ఏర్పాటు చేసుకుని ఏ ఇంటికి ఆ ఇంటిలో ఉన్న ఒంటికి కన్నం వేస్తే బాగుంటుదని ఆలోచన అమలు కు కార్యాచరణ చేయడం ప్రారంభించి అనాగరిక పనుల కు ఆజ్యం పోయడం మొదలు పెట్టడడం జరిగింది.చక్కటి రైలు పట్టాలపై ప్రశాంతంగా నడుస్తున్న రైలులో ఎంతో మంది ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరుకుంటూ ఉంటుంటే సహించలేని ఆ రైల్లో ఉన్నచిల్లర గాడు ఆ రైలు ప్రయాణం లో ఉన్న అమాయకుల ఇళ్లను టార్గెట్ చేశారు. ఈ టార్గెట్ లో ఎన్నో ఇల్లను అల్లరి పాలు చేసాడు. నయవంచన, తీపి మాటలు అందమైన రూపం వెనుక ఉన్న అన్యాయపు బుద్ది తెలియని కొంత మంది ఇంటి దిక్కు లేని వారు ఈ మాయగాడి వలలో పడి ఇల్లు ఒళ్ళు గుల్ల చేసుకుని ఉంటే ఈ అల్లరివాడు మాత్రం వారిని మాయలో ఉంచి మానవ సమాజం హర్శించని హద్దుల్లేని ***చిత్రాలు అందమైన సెల్ ఫోన్ లో చిత్రీకరణ చేసి ఆ ఇళ్లను బ్లాక్ మెయిల్ చేయడమే చాలెంజింగ్ చేయడమే పనిగా పెట్టుకుని ఆ ఇళ్లను అల్లరి పాలు చేయడం అనవాయితిగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో భగవంతుడు ఓ ఇంటిపై చిన్న చూపి ఆఇంటికి దిక్కు లేకుండా చేస్తే అవేదనలో ఉంటే ఆ ఇంటిపై కన్నేసి అనుకున్నది సాదించి అమాయకంగా ఆ ఇంటికి కన్నం వేయసాగితే దేవుడు దయ తో ఈ మాయలోడి మర్మం తెలుసుకుని మా ఇల్లు వద్దు మీ ఇల్లు ముద్దని మాయచేసావా ఇదెంత మోసమని నిలదీస్తే అప్పటికే ఇంకో ఇల్లు ...ఇంకొక ఇల్లు అంటూ ఎన్నో ఇళ్ళను గుల్ల చేసి అఖరికి అన్నము పెట్టి ఆదరించి అభిమానించిన ఇంటినే ఆపదల్లోకి నెట్టేసే కార్యక్రమంకు సిద్ధపడిన వైనం చూసి ఆ ఇల్లు కుమిలిపోయి తన కంఠంలో ప్రాణం పోయిన పర్వాలేదు ఈ మయాలోడి చేతిలో ఇక ఏ ఇల్లు గుల్ల కాకుడదని కంకణం కట్టుకుంటే... అక్కడ అమాయకంగా ఉంటూ ఇంకా ఇళ్లను కూల్చే పనిలో ఉంటూ పగలు పెద్ద హోదా చూపిస్తూ రాత్రికి పెగ్ వేస్తూ అందరి ఇళ్లను అవమాణిస్తుం టే ఆ పెగ్ కోసమే ఆ భూతు బంగ్లా లో ఉన్న బదుద్దాయిలు ఇతరుల ఇంటి చిత్రాలు చూస్తూ సిగ్గులేకుండా చాలెంజింగ్ అంటే ఉ అంటూ ఉసిగొ లుపుతూ ఉరేగుతుంటే కాలమనేది వీరి ఇళ్లను కూడా గుల్ల చేయక పోతుందా అంటూ ఆవేదన చెందుతున్నాయి బాధిత ఇల్లు.ఈ ఇంటి బాగోతాల వెనుక ఉన్న వీరి బాగోతాలు బైటికి వస్తుంటే భూతులు తిట్టించడం, అమాయక లను రెచ్చగొట్టి పైశాచిక ఆనందం పొందడం ఆనవాయితీగా వస్తుంది.మరి ఎప్పుడు ఈ మాయాగాళ్ల భరతం ఆ అమ్మవారు పడతతో ఆ భూతుబంగ్లా ను భూ స్థాపితం చేస్తదో అని వేచి చూస్తుంది ఈ సమాజం.

-ఓ ఇంటి గాథ

# ప్రపంచ దృక్పథం ఉన్న నేతలు అవసరం

మొదటిపేజీ తరువాయి
ప్రపంచ వేదికపై దేశ ప్రయోజనాలను ప్రోత్సహిస్తూనే ప్రపంచ సంక్లిష్టత, అవసరాలకు పరిష్కారం కనుగొనగల నాయకత్వం ప్రతి రంగంలో కావాలని మోడీ సూచించారు. భారత్ ప్రపంచ శక్తిగా ఆవిర్భిస్తోందని, ఈ ఊపును వేగవంతం చేసే, ప్రతి రంగంలో అటువంటి విజయాలు నమోదు చేసే ప్రపంచ శ్రేణి నేతల ఆవశ్యకత ఉందని ప్రధాని అన్నారు. ఎస్‌యుఎల్ వంటి సంస్థ అటువంటి మార్పు తీసుకురాగలదని ఆయన అన్నారు.
వివిధ రంగాల్లో విజయాలను సాధ్యం చేయగల మానవ వనరుల పాత్ర గురించి మోడీ ప్రధానంగా ప్రస్తావిస్తూ, సృజనకు సారథ్యం వహించగల, నైపుణ్యాలను ఉపయోగించుకోగల నాయకులు దేశంలో ఉండాలని సూచించారు. మోడీ ఈ సందర్భంగా గుజరాత్‌ను ఉదాహరణగా పేర్కొన్నారు. సహజ వనరుల కొరత కారణంగా ప్రత్యేక రాష్ట్రంగా గుజరాత్ భవిష్యత్ గురించి ప్రశ్నలు లేవనెత్తారని ఆయన గుర్తు చేశారు. అయితే, గుజరాత్ తమ నేతల కారణంగా సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వజ్రాల గని లేదని, కానీ ప్రపంచంలోని పది వజ్రాల్లో తొమ్మిది గుజరాతీ చేతుల్లో నుంచే వెళుతున్నాయని మోడీ చెప్పారు.

## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు: రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి
మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు యత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మిర్చి ఉత్పత్తి ఖర్చును లెక్కిస్తే ఎకరాకు రూ.11,600 వచ్చిందని వెల్లడించారు. రైతులకు రూ.11,600 కంటే ఎక్కువే అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడంలేదని, మిర్చి ఎగుమతులు పెంచడంపైనా నేడు శివరాజ్ సింగ్ తో చర్చించామని తెలిపారు. మిర్చి ఎగుమతిదారులతో ఏపీలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.
సలహాలు, సూచనల మేరకు మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి సారిస్తున్నట్టు వివరించారు.మిర్చి రైతుల ఆదాయం పెంచేందుకు ఆలోచిస్తున్నామని, ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తెచ్చారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల కష్టం తెలుసు. నిన్న చంద్రబాబు వచ్చిన సమయంలో శివరాజ్ సింగ్ చౌహన్ ఢిల్లీలో లేరు. అయినప్పటికీ ఆయన చంద్రబాబుతో మాట్లాడారు. ఇవాళ ఢిల్లీ వచ్చిన వెంటనే శివరాజ్ సింగ్ అధికారులతో మాట్లాడారు. మార్కెట్ ధర, పెట్టుబడి ఖర్చుల తేడాను భరించాలని నేటి సమావేశంలో ఆయనను కోరాం. ఉత్పత్తి ఖర్చును రూ.11,600కి పైగా ఉండేలా నిర్ణయించాలని ఐకార్ (ICAR)ను కోరాం" అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

## చేనేత ఉత్పత్తులపై ఏపీ-తమిళనాడు కీలక ఒప్పందం !

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
చేనేత వస్త్రాల విక్రయానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌ను విస్తరించేందుకు ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో-ఆప్టెక్స్ మధ్య ఈ కీలక ఒప్పందం కుదిరింది.రెండు రాష్ట్రాలకు చెందిన చేనేత ఉత్పత్తులను ఆప్కో, కో-ఆప్టెక్స్ స్టోర్లలో విక్రయించేలా ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో ఈ ఏడాది రూ.9 కోట్లకు పైగా వ్యాపారమే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.ఏపీ మంత్రి సవిత, తమిళనాడు మంత్రి గాంధీ సమక్షంలో అధికారుల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ... ఏపీ లో తయారయ్యే చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పిం చేందుకు తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.

## పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టు.. కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి
టీటీడీ సభ్యుడు ఆనందసాయిలతో కలిసి పవన్ కల్యాణ్ పుణ్యస్నానాలు ఆచరించిన సంగతి తెలిసిందే. వీరు పుణ్యస్నానాలు చేస్తున్న ఫొటోను మరో సినీనటుడు సంపూర్ణేశ్ బాబుతో పోలుస్తూ హర్షవర్ధన్ రెడ్డి ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ పై జనసైనికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేత రిషికేశ్ కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రిషికేశ్ ఫిర్యాదు మేరకు కావలి పోలీసులు కేసు నమోదు చేశారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. "న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార్ఖండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి

**-కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం**
**-కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం**
**-కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం**
**-జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ .బలరామ్**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుంద న్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు..ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా పుచ్చ ఈశ్వరరావు

ప్రజాభూమి పలాస:
పుచ్చ ఈశ్వరరావు ని విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా నియమించిన రాష్ట్ర పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత ఎంఎల్ఏ కళావెంకటరావు గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశంలో ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు శుక్రవారం నాడు ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఫిబ్రవరి 27 న జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూటమి ఉమ్మడి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మరియు అభ్యర్థి గెలుపుకు నియోజకవర్గం లోని 4





మండలాల లోని 309 ఓటర్లను పార్టీ శ్రేణులు కలసి అందరూ సమిష్టి కృషితో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం, నియోజకవర్గం లోని మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు ,పార్టీ క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జులు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ , కూటమి నాయకులు పాల్గొన్నారు..

# రైతుల పట్ల ఇదేనా చిత్తశుద్ధి?

**సీఎం చంద్రబాబుపై ఎక్స్‌లో వైయస్ జగన్ ధ్వజం**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:
ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తూ.. మిరప రైతుల సమస్యలపై కేంద్రంతో చర్చించేందుకు వెళ్తున్నట్లు ఎందుకీ కలరింగ్..? ఎవరి కోసం ఈ కలరింగ్..? ఇదేనా రైతుల పట్ల మీ చిత్తశుద్ధి? అని ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు.ఈ ప్రభుత్వం కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి.. వారికి బాసటగా వెళ్లిన తమపై కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మిరప రైతుల విషయంలో టీడీపీ కూటమి సర్కారు వ్యవహరిస్తున్న తీరును తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఎండగట్టారు. ట్వీట్‌లో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..తెగుళ్లతో మిర్చి దిగుబడులు ఎకరాకు 10 క్వింటాళ్లకు పడిపోయిన దుస్థితి నెలకొంది. కొనేవారు లేక క్వింటాల్ రూ.10 వేలకు రైతులు తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి. పెట్టుబడి ఖర్చులు చూస్తే ఎకరాకు రూ.1.50 లక్షల పైమాటే. కోతల అనంతర ఖర్చులు దీనికి అదనం. ఇంతటి సంక్షోభం కళ్లెదుట కనిపిస్తున్నా.. మేం స్పందించేంతవరకూ మీలో కదలిక లేదు. మీరు ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకారానికి వెళ్తూ.. మిర్చి రైతుల కోసమే వెళ్తున్నట్లు యథావిధిగా కలరింగ్ ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ఎప్పుడూ, ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా మిర్చిని కొనుగోలు చేయలేదని తెలిసి కూడా లేఖ రాయడం ఏమిటి? మీ బాధ్యతను వేరేవాళ్ల మీద నెట్టడం ఏమిటి? మీరు చేయాల్సిన పనులు చేయకుండా సాకులు వెతుక్కోవడం ఏమిటి? ఈ రకంగా రైతులను మోసం చేస్తున్నారు. 2021లో పెట్టుబడి ఖర్చులు ఎకరాకు రూ.లక్ష ఉన్నప్పుడు.. ఎకరాకు 20 క్వింటాళ్లకుపైగా దిగుబడులు వచ్చినప్పుడు కనీస మద్దతు ధర రూ.7 వేలుగా నిర్ణయించాం. గతంలో మీరెప్పుడూ మిర్చికి కనీస మద్దతు ధరలు ప్రకటించలేదు. ఐదేళ్ల క్రితం.. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం మద్దతు ధర ప్రకటించని పంటలతోపాటు మరికొన్ని పంటలను అదనంగా చేర్చి మొత్తంగా 24 పంటలకు మద్దతు ధరలు ప్రకటించి పోటీ వాతావరణంతో ధరలు పడిపోకుండా అడ్డుకోవడమే కాకుండా ధరలు పెరిగేటట్టు చూశాం. ఆ ధరలు ప్రకటించి ఇప్పటికి ఐదేళ్లు అయింది. మరి ఐదేళ్ల తర్వాత పెట్టుబడి ఖర్చులు పెరగవా? అప్పట్లో మిర్చి సాగుకు ఎకరాకు రూ.లక్ష ఖర్చు అయితే ఇప్పుడు రూ.లక్షన్నరకు పైగా వ్యయం అవుతున్న మాట వాస్తవం కాదా? దీనికి కోతల అనంతర ఖర్చులు అదనమన్న విషయం తెలుసుకోవాలి. ఇప్పుడు కొత్త మద్దతు ధరలు ప్రకటించి రైతులను ఆదుకోవడానికి మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? రాష్ట్ర ప్రభుత్వమే ఎందుకు కొనుగోలు చేయడం లేదు? మా హయాంలో (వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం) మిర్చి రైతులకు మంచి ధరలు వచ్చాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాసిన లేఖలో మీరే చెప్పారు. మీరు రాసిన లేఖ ప్రకారమే మా హయాంలో మిర్చికి మోడల్ ధర రూ.20 వేలు ఉంటే గరిష్ట ధర రూ.27 వేలు పలకడం వాస్తవం కాదా? మిర్చి రైతుల కడగండ్లపై ఈ జనవరిలో ఉద్యాన శాఖ అధికారులు నివేదించిన తర్వాత అయినా మీరేమైనా కనీసం పట్టించుకున్నారా? మిర్చి రైతుల పరిస్థితి అన్యాయంగా ఉందని, ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని నివేదిక ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదు? పైగా తప్పుడు రాజకీయాలు చేస్తూ, మిర్చి కొనుగోళ్లతో సంబంధం లేని కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసి చేతులు దులుపుకొంటారా? మీ చేతిలో ఉన్న మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయకుండా ఎప్పుడూ మిర్చి కొనుగోళ్లు చేయని నాఫెడ్ ద్వారా కొనాలంటూ లేఖ రాయడం రైతులను నిలువునా మోసం చేయడం, మభ్యపెట్టడం కాదా? మిర్చి రైతులకు బాసటగా వెళ్లినందుకు మాపై కేసులు పెట్టారు. మరి ఫిబ్రవరి 15న మీరు పాల్గొన్న మ్యూజికల్ నైట్‌కు ఎన్నికల కోడ్ అడ్డం రాలేదా? నేను మిర్చి రైతులను కలుసుకుంటే ఎన్నికల కోడ్ అడ్డు వచ్చిందా? పైగా మేం ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. నిన్నటి కార్యక్రమంలో ఫలానా వారికి ఓటు వేయమని కూడా చెప్పలేదు. కనీసం మైక్‌లో కూడా మాట్లాడలేదు. అయినా అన్యాయంగా కేసులు మోపడం అప్రజాస్వామికం కాదా? మీ హయాంలో పంటలకు కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నది వాస్తవం కాదా? పత్తి, పెసర, మినుము, కంది, టమాటా, మిర్చి, మొన్న ధాన్యం సహా అన్ని పంటల రైతులకు కనీస మద్దతు ధరలు లభించక మీరే వారిని సంక్షోభంలో నెట్టిన మాట వాస్తవం కాదా? మా హయాంలో ధాన్యం కొనుగోళ్లకు రూ.65 వేల కోట్లు ఖర్చు చేయడమే కాకుండా ఇతర పంటల కొనుగోళ్లకు దాదాపు మరో రూ.7,800 కోట్లు ఖర్చుచేసి రైతన్నలకు అండగా నిలిచాం.రైతుల కోసం మేం సృష్టించిన మొత్తం వ్యవస్థలను మీరు నిర్వీర్యం చేశారు. మీ తప్పుడు కేసులకు భయపడి ప్రజా పోరాటాలు ఆపేది లేదు. నేను రైతుల పక్షపాతిని, ప్రజల పక్షపాతిని. మీరు ఎన్ని కేసులు బనాయించినా రైతుల కోసం, ప్రజల కోసం కచ్చితంగా నిలబడతా. చంద్రబాబూ..! ఇప్పటికైనా తక్షణమే మిర్చి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోండి అని అన్నారు.

3 | శనివారం , ఫిబ్రవరి 22, 2025 | Saturday, February 22, 2025 | ప్రజాభూమి | ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# తెలుగు వారందరం తెలుగే మాట్లాడాలి

**- తెలుగు భాషా వికాస ఉద్యమ సంయోజకులు డా.జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి**

ప్రజాభూమి, అనంతపురము




తెలుగు వారందరూ తెలుగే మాట్లాడాలని ఇంటా, బయటా, విద్య, పరిపాలన తెలుగులోనే జరగాలని తెలుగుభాషా వికాస ఉద్యమ సంయోజకులు డా.జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, ఉపాధ్యక్షులు డా.కె.కొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృభాషలో కాక ఇతర మాధ్యమంలో చదవడం వల్ల బుద్ధి కుశలతకు లోపం ఏర్పడుతుందని విద్యా శాస్త్రవేత్తలు తెలిపారన్నారు. బంగ్లాదేశ్ లో మాతృభాష కోసం జరిగిన బలిదానం మనందరికి కనువిప్పు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల విద్యార్థులు, కార్యదర్శి పి ఎల్ ఎన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సరిత, తెలుగు అధ్యాపకులు డా.రసూల్, ఫైరోజా, సురేంద్ర, కిశోర్ పాల్గొన్నారు.

# వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

ప్రజాభూమి,వేముల




వేముల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కళాశాల నేడు సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు జూనియ ర్లు ఘనంగా వీడ్కోలు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం. రామసుబ్బయ్య అధ్యక్షత వహించి, విద్యార్థుల పురోగతి,కళాశాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ వేడుకకు బి. వెంకట సుబ్బయ్య, వైఎస్ఆర్ జిల్లా వృత్తి విద్యా అధికారి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉత్తమ ఫలితాల సాధనకు ప్రేరేపించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో గుర్తుచేస్తూ, వారు రాబోయే పరీక్షలకు మెరుగైన విధంగా సిద్ధమై తమ కళాశాలకు, మండలానికి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో నాగిరెడ్డి, హెడ్ మాస్టర్, జెడ్పీ హైస్కూల్, వేముల, రంతూమియా, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, చక్రాయపేట, హెడ్ మాస్టర్, కొత్తపల్లి, వేముల మండల విద్యాధికారి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసు విచారణ పత్రాలు అందజేయండి: వివేకా పిఏ కృష్ణారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




వివేకా హత్య కేసులో తనను వేధింపులకు గురి చేయడంతో గతంలో ఫిర్యాదు చేశానని అందులో భాగంగా విచారణ చేపట్టిన పత్రాలను తనకు అందజేయకుండా డి. ఎస్. పి మురళి నాయక్ కాలయాపన చేస్తున్నారని వివేకా పిఏ కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం కృష్ణారెడ్డి స్టేట్మెంట్ పత్రాల కోసం డీఎస్పీ కార్యాలయం వద్ద చేరుకొని డీఎస్పీ లేకపోవడంతో వెనుతిరిగాడు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివేక హత్య కేసులో సిబిఐ అధికారి రాంసింగ్,సునీత రాజశేఖర్ రెడ్డిలు వేధిస్తుండడంతో 2023లో ప్రైవేటు కంప్లైంట్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు అందులో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు గత రెండు నెలల క్రితం డి. ఎస్. పి మురళి నాయక్ తనను విచారించడం జరిగిందన్నారు ఆనాటి నుంచి ఈనాటి వరకు విచారణ పత్రాలు అందజేయకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పటికే దాదాపు పది సార్లు డీఎస్పీ కార్యాలయం చుట్టూ తిరిగినట్లు ఆయన తెలిపారు. గురువారం పోలీసులు ఫాల్స్ కేసు అని కోర్టు ముందు ఉంచడం జరిగిందన్నారు. తాను ఇచ్చిన స్టేట్మెంట్ పత్రాలను తనకు అందజేస్తే నిజానిజాలు తెలుస్తా యన్నారు.




# బైక్ అదుపుతప్పి బోల్తా

ప్రజా భూమి ముద్దనూరు


మండల పరిధిలోని కమ్మవారిపల్లె సమీపంలో నేషనల్ హైవే లో శుక్రవారం బైకు అదుపుతప్పి బోల్తా పడడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు కొండాపురం మండలం బెంజి అనంతపురం గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి వయస్సు 29 ఇతను ముద్దనూరు నుంచి తనఊరికి వెళ్తుండగా కమ్మవారి పల్లి వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు తలకు గాయాలు కావడంతో వెంటనే 108 సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది అయిన మహేష్, పైలెట్ సుబ్రహ్మణ్యం లు సంఘటన స్థలానికి చేరుకుని వైద్యం చేసుకుంటూ జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిపించడం జరిగిందని తెలిపారు.

# రూ.68 కోట్లతో మున్సిపల్ బడ్జెట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ బడ్జెట్ ను రూ.68.09 కోట్లతో రూపొందించారు. మునిసిపాలిటీకి పన్నుల ద్వారా రూ.48.86 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారా 10.75 కోట్లు వస్తాయని మొత్తంగా ఆదాయం రూ.59.61 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. అయితే ఏం మాత్రం రూ.68 కోట్లు ఉంటుందని నిర్ధారించారు. దీంతో లోటు దాదాపు రూ. 8. 5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. మున్సిపాలిటీకి ఆదాయం ప్రధానంగా ఆస్తి పన్ను ద్వారా రూ.15 కోట్లు, ఖాళీ జాగాల పన్నులు రూ.2 కోట్లు, సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి రూ.8 కోట్లు, మార్కెట్ లీజు గదుల అద్దె తదితర వాటి నుంచి రూ.7కోట్లు, నీటి పన్నుల ద్వారా రూ.3 కోట్లు, టౌన్ ప్లానింగ్ నుంచి రూ.6.50 కోట్లు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా రూ. 50 లక్షలు ఇతరత్రా ఫీజులు తదితర వాటి నుంచి రూ.5కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఖర్చు చేసిన వాటికి ఇచ్చే రూ.1.8 కోట్లు మొత్తంగా మునిసిపల్ ఆదాయం రూ.48.86 కోట్లు ఉంటుందని నిర్ధారించారు. దీనికి అదనంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.10.75 కోట్లు నిధులు వస్తాయని అంచనా వేశారు.ఈ నిధులకు తోడుగా మరో రూ. 8.5 కోట్లు లోటుతో ఖర్చు మొత్తం రూ. 68 కోట్లు ఉండవచ్చని అంచనా వేశారు. ఇందులో ప్రధానంగా పొరుగు సేవల ఉద్యోగుల వేతనాల కోసం రూ. 12 కోట్లు విద్యుత్ చార్జీల కోసం రూ.12 కోట్లు, నీటి పథకాల నిర్వహణకు రూ. 3 కోట్లు కేటాయించారు. సాధారణ ఖర్చులు 40.71 కోట్లు ఉంటాయని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 10.7 కోట్లకు అదనంగా మున్సిపాలిటీ నిధుల నుంచి మూలధనే వ్యయం కింద అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున కేటాయించినట్లు బడ్జెట్ లో పేర్కొన్నారు.అభివృద్ధి కోసం మొత్తంగా రూ.27.37 కోట్లు ఖర్చు చేయనున్నట్లు బడ్జెట్ లో పేర్కొన్నారు. బడ్జెట్ లో పేర్కొన్న అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.



# సర్వేకు ప్రజలు సహకరించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వేకు ప్రజల సహకరించాలని ఎంపీడీవో రమణారెడ్డి కోరారు. పోరుమామిళ్ల మండలంలోని రజా సాహెబ్ పేటలో జరుగుతున్న పి 4 సర్వేను ఆయన శుక్రవారం పరిశీలించారు. పి 4 సర్వేను ప్రజలందరూ చేయించు కోవాల్సిందిగా కోరారు. నిరుపేద ప్రజలకు, సామాజికంగా ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక, మౌలిక సదుపాయలు కల్పించడం సర్వే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతథంగా కొనసాగుతాయని, సర్వేకు వాటికి ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ వారి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పీఎం సూర్యఘర్ మండల లక్ష్యాలపై దృష్టిపెట్టండి- సౌర ఫలకాల ఏర్పాటును వేగవంతం చేయండి

**- ఎప్పటికప్పుడు అమలు పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్లతో పాటు సౌర ఫలకాల ఏర్పాటు (ఇన్స్టలేషన్) పై ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలపై అధికారులు దృష్టిసారించాలని, పథకం అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్ పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్లతో పాటు ఇన్స్టలేషన్స్పైనా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కరెంటు బిల్లుల భారాన్ని తప్పించేందుకు, పర్యావరణ పరిరక్షణకు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగానికి వీలుకల్పించే ఈ పథకాన్ని ఇంటింటికీ చేర్చేందుకు కృషిచేయాలని, జిల్లాలోని ఏడు లక్షల విద్యుత్ సర్వీసుల్లో కనీసం రెండు లక్షల ఇళ్లకు సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్దేశించుకున్న నేపథ్యంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు.. ఇలా వివిధ భాగస్వామ్య పక్షాలు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే 75 వేల రిజిస్ట్రేషన్లు వచ్చినందున ఇందుకు అనుగుణంగా త్వరితగతిన సౌర ఫలకాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, బ్యాంకులు రుణ మంజూరును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. వెండర్లకు బ్యాంకర్లకు మధ్య పటిష్ట సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. జిల్లాలో ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించిన బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహమ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు లక్ష్యాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, సూర్యఘర్ నోడల్ అధికారి ఎం.భాస్కర్, ఏపీ సీపీడీసీఎల్ ఈఈ, డీఈ, ఏఈలతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వెండర్లు హాజరయ్యారు.

# చంద్రగిరిలో 12వ రాష్ట్రస్థాయి సీనియర్ టెన్నిస్ బాల్, క్రికెట్ పోటీలు ప్రారంభం...!

**చంద్రగిరి బాలురు పాఠశాలలోని కడ్రా మైదానంలో ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో టోర్నమెంట్... ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరు...**

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడు రోజులపాటు 21 నుంచి 23 వరకు జరుగు రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలలో 8 మహిళల జట్లు, 16 పురుషుల జట్లు మొత్తం కలిపి 350 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు చప్పట్లతో స్వాగతం పలికారు. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యే నాని కి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం చేతికి అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ క్రీడా మైదానానికి చేరుకున్నారు. టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారు ముఖ్య అతిథులను పేరుపేరునా పిలుస్తూ స్టేజి పైకి ఆహ్వానించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేశారు. తర్వాత డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ చైర్మన్ పడిగల సురేష్ బాబు, ఈ డి ఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్,రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రంభ ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ ఫ్లోర్ బాల్ సెక్రటరీ కే.జే జోసెఫ్ మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథులు సభను ఉద్దేశించి ఒక్కొక్కరుగా ప్రసంగించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ వేదిక పైన, వేదిక దిగువున ఉన్న వారికి నమస్కారాలు తెలియజేశారు. చంద్రగిరి బాలురు కళాశాల యందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభించినట్లు తెలిపారు. క్రికెట్ లో ఎంతటి ఘన కీర్తి సాధించిన క్రికెట్ దిగ్గజాలు ఎవరైనా మొదటగా టెన్నిస్ బాల్ తో ప్రాక్టీస్ చేసిన వారేనని తెలిపారు. టోర్నమెంట్ కు వివిధ జిల్లాల నుంచి వచ్చిన 24 జట్లు సభ్యులను అభినందించారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కొరకు స్పోర్ట్స్ కోటాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దాయన చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రీడా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అందుకు నిదర్శనమే చంద్రగిరిలో రాష్ట్రస్థాయిలో జరుగుతున్న టెన్నిస్ బాల్ టోర్నమెంట్ ప్రత్యక్ష సాక్షమని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రగిరిలో జాతీయస్థాయి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తే ముఖ్యఅతిథిగా మంత్రి లోకేష్ ను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. పేద, మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ప్రోత్సాహక చెక్కులు పంపిణీ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమానికి అధికారులు, అనధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, వారితో పాటు వచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, మహిళలు, ఇతరులు పాల్గొన్నారు.

# జీవన నాణ్యతను మెరుగుపరచడం క్లినికల్ ట్రయల్స్ ద్వారా సాధ్యం:డాక్టర్ జె. కవిత

ప్రజా భూమి, రామచంద్రపురం



క్లినికల్ ట్రయల్స్ ద్వారా దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యతో జీవిస్తున్న వ్యక్తుల జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చునని ఎస్.ఆర్. యం. ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫార్మసీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె. కవిత తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నుండి రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ కాన్ఫరెన్స్ ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. " ప్రపంచవ్యాప్త క్లినికల్ ట్రయల్స్ యొక్క అభివృద్ధి,సవాళ్లు, అవకాశాల మరియు పోకడలు" అనే అంశం పై నిర్వహిస్తున్న సదస్సులో ముఖ్య అతిథిగా మరియు వక్తగా హాజరైన కవిత మాట్లాడుతూ ఔషధ అభివృద్ధి ప్రక్రియలో క్లినికల్ ట్రయిల్స్ పాత్ర కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ కొత్త ఔషధ యొక్క పని తీరును ద్వారా అంచనా వేయగలమని తెలిపారు. క్లివికల్ ట్రయిల్స్ రెండు రోజుల పాట నిర్వహించే సదస్సులో వివిధ కళాశాలల నుంది ప్రతినిధుల హాజరయ్యారు. కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:



సీబీసీ విజయవాడ, పద్మావతి విశ్వవిద్యాలయంతో కలిసి తిరుపతిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం భాషా వైవిధ్యాన్ని గుర్తించడంతో పాటు భారతీయ జ్ఞాన పరంపరను ప్రోత్సహించడానికి మద్దతుగా నిలిచింది.ఈ సందర్భంగా, పీఐబి, సిబిసిలఆంధ్రప్రదేశ్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌధరి మాట్లాడుతూ, భారతదేశ భాషా వైవిధ్యం "భిన్నత్వం లో ఏకత్వం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకునేందుకు వేవ్స్ 2025 సమ్మిట్లో భాగంగా జరుగుతున్న క్రియేటివ్ ఛాలెంజెస్లో పాల్గొనాలని ఆయన సూచించారు. సామాజిక శాస్త్ర విభాగ డీన్ ప్రొఫెసర్ సి. వాణి మాట్లాడుతూ, విద్యార్థులు తమ మాతృభాషను పరిరక్షించేందుకు, సంస్కృతిని కాపాడేందుకు కథానికలు, రచనలు సృష్టించాలని ప్రోత్సహించారు.కార్యక్రమంలో భాషా పీఠం, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కృత్రిమ మేధస్సు పై ప్రత్యక్ష కవితల పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల నుండి 150 మందికి పైగా విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.సాంగ్ %డ% డ్రామా డివిజన్కు చెందిన కళాకారులు, తెలుగు భాషా సంపదను ప్రతిబింబించే గీతాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు."ఏక పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా గౌరవనీయ అతిథులు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పారు.కార్యక్రమం చివర్లో పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రముఖ అతిథులను శాలువాలు, జ్ఞాపికలు మరియు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ వేడుక భాషా వైవిధ్యాన్ని, సంస్కృతి పరిరక్షణను బలంగా ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.


# బ్రహ్మంగారి దేవస్థానంలో మార్చి 3 వ తేదీ తలనీలాల వేలంపాట


## దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి

బ్రహ్మంగారిమఠం:ప్రజాభూమి



కడపజిల్లా కందిమల్లాయపల్లె లో వెలసిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానము నందు భక్తులు సమర్పించు తలనీలాల వేలంపాట 03/03/2025 సోమవారము ఉంటుందని బ్రహ్మంగారి దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ తెలిపారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి భక్తులు సమర్పించిన తలవెంట్రుకలు వసూలు చేసుకొని హక్కునకు వేలం పాట లో పాల్గొన్న దలచిన వారు నేరుగా దేవస్థానం వారికి డి డి ల రూపంలో 25 లక్షల రూపాయలు చెల్లించవలయును అని, అలాగే వెబ్సైట్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఇపిఆర్ఓసియుఆర్ఈయంఇ యన్ టి. జి ఓ వి.ఇన్ నందు నమోదు చేసుకోవచ్చు. కాబట్టి నేడు అనగా 22/02/2025 శనివారము నుండి 03/03/2025 సోమవారం ఉదయం 10 గంటలకు వెబ్సైట్ క్లోజ్





ఔతుందని ఆయన తెలిపారు, ఈ వేలంపాట దక్కించుకున్న వారికి 01/06/2025 నుండి 31/05/2026 వరకు ఒక సంవత్సరం మాత్రమే హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యముగా సరైన బిడ్ రాని యడల వేలం పాట నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని ఎవరికి కారణం చెప్పకుండానే దేవస్థాన ఫిట్ పర్సన్ కు మేనేజర్ కు అధికారం కలదని ఆయన తెలిపారు. కావున పై విషయాలు భక్తులు, టెండర్ దారులు గమనించి డిపాజిట్ చేయవలెనని, మరియు వెబ్సైటు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అయన తెలిపారు..

# నేడు మేజర్ పంచాయతీలో విద్యుత్ అంతరాయం

ప్రజా భూమి ముద్దనూరు

✓ గ్రామపంచాయతీలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని లైన్ ఇన్స్పెక్టర్ యోగి తెలిపారు. ముద్దనూరు పులివెందుల జాతీయ రహదారుల పనులు జరుగుతున్న నేప థ్యంలో రహదారి ఇరుపక్కల చెట్లు తొలగింపు లో జరుగుతున్నప్పుడు విద్యుత్ తీగలపై పడే ప్రభావం ఉందని అలాగే నాలుగో శనివారం కావడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు

ప్రజాభూమి
ఏలూరు

## మాతృభాషలో బోధన అమృతంతో సమానం :వేదుల జనార్ధన్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మాతృభాష అమృతంతో సమానం, భావవ్యక్తీకరణ, సత్సంబంధాలు మెరుగుపడేటకు మాతృభాషలో బోధన దో హదపడుతుందని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు విద్యార్థులు చే "తెలుగు ఆకృతి"గా.. ప్రదర్శన చేయగా, విద్యార్థులచే.. శతక పద్యాలు, శ్రావ్యమైన తెలుగు పాటని ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, రవికుమార్ బుక్ష దీపిక విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించుటకు,శతక పద్యాలు, ఏకాగ్రత, దారుణ శక్తిని, పెంచుటకు తెలుగు గేయాలు, సామెతలు అవధాన ప్రక్రియకు ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆయన అన్నారు. మాతృభాషని నిలుపుకోవడం ద్వారానే మన సంస్కృతి సంప్రదాయాలు, సజీవంగా నిలబడతాయని తెలుగు ఉపాధ్యాయురాలు వేదుల కామేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు తల్లి చిత్రపటాన్ని విద్యార్థి కొవ్వాసి భాను ప్రకాష్ బ్లాక్ బోర్డుపై వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి కామేశ్వరి, కే గౌరి శ్రీ, పి అమల, సాయి స్నేహిత, వి మనోహర్ రెడ్డి, పండు భవాని, కృష్ణవేణి, సాయి జగదాంబికా, విద్యార్థులు పూ సం ముత్తేషు, ధర్మ తేజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగదాంబ అమ్మవారి ఉత్సవాలు
### - మార్చి 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు శాసనసభ్యులు- బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ఈ యాడాది నుండి ఏడు రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసన సభ్యులు బాలరాజు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవ తిరునాళ్ల అవగాహన పత్రికను ఆవిష్కరింపజేశారు. అమ్మవారి ఉత్సవాలు మార్చి ఆరో తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలలో భక్తులను అలరించడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలు తన ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి ఆలయ చైర్మన్ సిర్రీ వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు దారా మధు, పి అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు నాలి శ్రీను, జనసేన నాయకులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, చాట్రాతి యుగంధర్, ఎన్డీఏ కూటమి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## లూర్దు మాత ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజా భూమి, కామవరపుకోట




లూర్దు మాత ఉత్సవాలకు చింతలపూడి శాసనసభ్య సొంగ రోషన్ కుమార్ ను ఆహ్వానించినట్లు బోర్డు మాత కమిటీ డైరెక్టర్ చెప్పారు.కామవరపుకోట మండలం తడికలపూడి లో మర్చి 1,2,3 తేదీలలో జరిగే లూర్దుమాత మహెూత్సవ వేడుకలలో పాల్గొని మరియతల్లి దివ్య ఆశీస్సులు పొందుకోవాలని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ని ఆహ్వానించిన పుణ్యక్షేత్ర డైరెక్టర్ మరియు విచారణ కర్తలు అయినా రెవరెండ్ డాక్టర్ దోమతోటి నతానియేలు. ఆయనతో పాటు సిస్టర్స్, తడికలపూడి మాజీ పంచాయతీ సర్పంచ్ మెరుగు సుందర్రావు ఉపదేశీ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం ఇంటింటి ప్రచారం

ప్రజాభూమి, వేలేరుపాడు



ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం నాయకులు శుక్రవారం వేలేరుపాడు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండలం లో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యాలయం లో మాజీ జడ్పీటీసీ శాఖమూరి సంజీవులు ,బేతి శ్రీను, కోటిపల్లి ముత్యాలరావు , సారే బాబ్జీ , పొనుగుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రామవరం పంచాయతీలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

ప్రజా భూమి, వేలేరుపాడు

వేలేరుపాడు మండలం రామవరం పంచాయతీలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజుకు రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ వినతిపత్రం అందించారు. తమ పంచాయతీలు నూతనంగా గృహాలు మంజూరు చేయాలని రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట వార్డు మెంబర్ బంధం అర్జున్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అని కలిసిన సిపిఐ బృందం

ప్రజా భూమి, వేలేరుపాడు



అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం సిపిఐ బృందం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు, మండల కార్యదర్శి కారంధారయ్య, సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము, అంగన్వాడీ కార్యకర్తలు కవులూరు సైదా, చందా రమాదేవి, పత్రా లీలావతి, వెంకటేశ్వరి, నిర్మల, బాయమ్మ వెంకటలక్ష్మి తదితరులంతా ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉత్తమ చికిత్స
### సిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ వసుంధర

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ చికిత్స అందుబాటులో ఉందని బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వసుంధర తెలిపారు. క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల సందర్భంగా బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పారామెడికల్ విద్యార్థులకు క్షయ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వసుంధర మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాలకు మించి కఫంతో కూడిన దగ్గు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. కఫంతో కూడిన దగ్గు, ప్రతిరోజు సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తించి, జాగ్రత్త వహించాలని అన్నారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రోగికి క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ప్రభుత్వమే ఉచితంగా మందులు అందిస్తుందని, రోగికి అవసరమైన పౌష్టికాహారం నిమిత్తం నెలకు ?1000 ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని చెప్పారు. ఈ నెల 17వ తారీకు నుండి 23వ తారీకు వరకు క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షయ, ఎయిడ్స్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి ప్రాథమిక అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఆ వ్యాధులకు చికిత్స కంటే ఆ వ్యాధులు రాకుండా నివారిం చుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి చికిత్స,- నివారణ విభాగం పర్యవేక్షకుడు ఎన్.మహేష్, ల్యాబ్ పర్యవేక్షకుడు పి. రవిరాజు, ల్యాబ్ సాంకేతిక నిపుణుడు డి.పార్థసారథి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కోట డిగ్రీ కళాశాలలోఘనంగా "మాతృభాషా దినోత్సవ వేడుకలు"

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల తెలుగు విభాగం అధ్యాపకుడు డాక్టర్ జి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మాతృభాష ప్రాముఖ్యతను గురించి వివరించడంతో పాటు విద్యార్థులందరూ తెలుగు భాషలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించుకోవడంతోపాటు మాతృభాషను పరిరక్షించేందు కునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవితా పఠనం, పోస్టర్ ప్రెజెంటేషన్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలోఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్ , పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ, ఉమ ఆఫీస్ సిబ్బంది అన్నపూర్ణమ్మ, రత్న సిరిలలో మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపు కోరుతూ విఆర్ పురం, చింతూరు మండలాల్లోని వడ్డిగూడెం, విఆర్ పురం, డీటిగూడెం, రాజుపేట, రేఖపల్లి, చింత రేగుపల్లి, రామవరం, చోప్పాలి, చింతూరు గ్రామాలలో ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ , అసెంబ్లీ పరిశీలకులు చెల్లిబోయిన శ్రీనివాసరావు, మొహమ్మద్ జమాల్ ఖాన్ ప్రతి ఓటరు వద్దకు వెళ్లి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించి అభివృద్ధికి ఓటు వేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటర్ కు బ్యాలెట్ నమూనాలతో ఓటు వేసే విధానం గురించి వివరించారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తూ ఉన్న, దానిలో భాగంగానే బహుళ జాతి కంపెనీలతో భాగస్వామ్యం ఏర్పరచుకొని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ ఆచంట శ్రీనివాసరావు, జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, బి నరేష్, ఎం సింధు, ఎస్ రాజు, బురఖా కన్నారావు, పెందుర్తి సుదర్శన్, ఆది నారాయణ, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్, భాను ప్రసాద్, ఎస్ రాజు, విష్ణు, వెంకన్న, పాయం, రామారావు, బి స్వాతి, చింతూరు గ్రామం నుంచి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, భూత్ ఇంచార్జ్ సీలం తమ్మయ్య, కటా శంకర్, కుంజ బాలకృష్ణ, దేశం మాలయ్య, శ్యామల, వినోద్ కుమార్, ఆసిఫ్, పొదిలి రామారావు, అనిగా చంద్రయ్య, ముత్తాల శ్రీరామ్, మడివి రాజు, పి నాగేశ్వరరావు, బి నితిన్ కుమార్, తీగల రవికుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### సంక్షేమ పథకాలకు పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ప్రగతి పథంలో నడిపించి. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి.. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించనున్న సర్వే పై జిల్లా కలెక్టర్.. జెడ్పి సీఈఓ, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి.. తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో.. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు.

దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు.

దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా... ప్రస్తుతం లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని.. ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సంద్ధం లేదన్న విషయాన్ని తెలియజేస్తూ.. ప్రతి గ్రామంలో పట్టణాల్లోని వార్డుల్లో.. ప్రజలకు తెలిసేలా.. విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పర్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు.

అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు.

ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను 10% భాగస్వామ్యంతో కలుపుకొని వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా వారి భాగస్వామ్యంతో... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యపడుతుందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోంద న్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూలన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం ద్వారా ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు పీపుల్స్ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని.. అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి జన్మదిన వేడుకలు
### 50 మంది యువకులు రక్తదానం

ప్రజాభూమి పోరుమామిళ్ల:





బద్వేలు నియోజకవర్గ వైస్సార్సీపీనేత, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోరుమామిళ్ళ పట్టణంలో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైస్సార్సీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఆయనను పూలమాల లు,శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈసంద ర్భంగా బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త కరెంట్ రమణారెడ్డి, చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, సాయినారాయణరెడ్డి,శివ,ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా రక్తదానం చేశారు. బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి, బద్వేలుమున్సి పల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ సాయి కృష్ణ,డాక్టర్ మునెయ్య,మున్సిపాలిటీ జె.సి.యస్ కన్వీనర్ యద్దారెడ్డి,కాశినాయన మండల నాయకులు హనుమంతు రెడ్డి, ప్రభాకర్రెడ్డి,చిత్తా వెంకటేశ్వర్లు,చిత్తా రవి ప్రకాష్ రెడ్డి,చాపాటి లక్ష్మీనారాయ ణ రెడ్డి,సి.బాషా,ముత్యాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేప మల్లవరం గ్రామంలో ఘనముగా అడవిరాజుల బాబు పండుగలు.

ప్రజాభూమి కోటనందూరు



కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కే ఏ మల్లవరం గ్రామంలో అడవి రాజులు బాబు పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాజబాబును ముందు వరుస లో నిలుపుకొని ఆయన పాదాలకు పూజలు చేసుకుని, గ్రామంలో ఉన్న ప్రతి వీధిలోని, ప్రతి ఇంటి నుండి వేలాది మంది ఆయన వెంట బయలుదేరి రాగా గ్రామ శివారులలో ఉన్న వనములో అడవి రాజుల బాబుకి ప్రత్యేక పూజలు జరుపుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మా గ్రామంలో గత 150 సంవత్సరాలకు పైగా ఈ పండుగను జరుపుకోవడం ఆచారంగా వస్తున్నదని మా తాత ముత్తాతల నుండి మా గ్రామంలో ఈ పండగ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నామని, గత 30 సంవత్సరాలు నుండి నా ఆధ్వర్యంలో ఈ పండుగ కొనసాగుతుందని తెలియజేశారు. మాకు సంక్రాంతి, దసరా కంటే ఈ పండుగ మాకు ప్రధానమని ఈ పండుగను దేశ విదేశాల్లో ఉన్న బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అల్లుళ్ళు, కూతుర్లు వస్తారని తెలియజేశారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణాసంచా కాల్పులు, తీర్థం జరుగుతుందని తెలియజేశారు. ఈ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ టి రామకృష్ణ భారీ బందోబస్తు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక.

ప్రజాభూమి కోటనందూరు.



భారతదేశంలో పేద కుటుంబాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ విద్యను కొనసాగించడానికి సహాయపడే స్కాలర్షిప్ కొరకు జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) జరిగిన ప్రతిభా పరీక్షలలో కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్ వేణుగోపాల్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు కీర్తి వర్షిని, అరిటాకుల ఉదయభాను, వంజరి కార్తీక్ లను కే నాగభూషణం, పి రామకృష్ణ, కే వీరభద్రరావు ఈ ముగ్గురు ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చి పంపారని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు 9, 10, తరగతులకు, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం నకు, సంవత్సరానికి 12,500 చొప్పున ఉపకార వేతనం నాలుగు సంవత్సరాల పాటు వస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఎస్ఎంసి కమిటీ చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయుల బృందం, తోటి విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబుకు ప్రభుత్వం ఇచ్చిన ఐడెంటి కార్డు అందిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కు ప్రభుత్వం జారీచేసిన ఐడెంటి కార్డు జగంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా తీసుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర పదవి అందుకోవటంతో ఆయన చేతుల మీదుగా ఐడి కార్డు కూడా తీసుకోవడం జరిగిందని ఆయన నాకిచ్చిన గౌరవానికి మరింత వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, కంటే బుల్లబులు,సుంకర సీతారామయ్యతదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం విస్మరించిన రోస్టర్ విధానంలో తప్పులు సరిచేసి గ్రూప్ 2 మెయిన్స్ నిర్వహించాలి




ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

గత ప్రభుత్వం విస్మరించిన రోస్టర్ విధానంలో తప్పులను కూటమి ప్రభుత్వం సరిచేసి గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని గ్రూప్ 2 అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈ విషయమై వారు శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కొరకు సుమారుగా 92250 మంది అభ్యర్థులు ఫిబ్రవరి 23 తేది పరీక్ష వ్రాయడానికి సంధిగ్ధ స్థితిలో ఉన్నారు. మరియు గత 2 వారాలు నుండి మానసిక వేదనతో సతమతమవుతున్నామని వివరించారు. ఎందుకంటే గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో ఇచ్చిన ఒకే ఒక్క గ్రూప్ 2 నోటిఫికేషన్ అని, ఈ నోటిఫికేషన్ లో కూడ రోస్టర్ విధానంలో చాలా తప్పులు ఉన్నాయని, ఇదే విషయాన్నీ అనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి నిరుద్యోగుల తరుపున అధికార పక్షాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. అయినా సరే గత ప్రభుత్వం రోస్టర్ విధానంలో ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినా సరే రోస్టర్ విధానం లో తప్పులు ఉన్నాయని తెలిసినా, ఇంతకాలం ఏపిపిఎస్సీ వారు సరిదిద్దాకుండా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష ఫిబ్రవరి 23వ తేది నాడు ఏ విధంగా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రోస్టర్ విధానాన్ని సరిచేసి, నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరారు. నిరుద్యోగుల పని చదువుకోవడం అని, రోస్టర్ విధానం లో తప్పులు ఉన్నాయా లేవా అని సరి చూసుకొని కోర్టుల చుట్టూ తిరగడం తమ పని కాదని, అయినా సరే తమ బ్రతుకులు మార్చుకోవడానికి, తమకు న్యాయం జరగడానికి, తమలో తాము ఉన్నా డబ్బులలో కొంత మొత్తం లో నిరుద్యోగులందరం వేసుకొని కోర్టుల చుట్టు తిరగాల్సి వస్తుందని తెలిపారు. తమ నిరుద్యోగుల బ్రతుకులు కూటమి ప్రభుత్వంలో మారుతాయినే దృఢ సంకల్పంతో నమ్ముకొని ఉన్నామని, కావున తమకు న్యాయం చేయాలని కోరారు. రోస్టర్ విధానంలో తప్పులు ఉండడం వలన గత కోర్ట్ లు తీర్పులు ద్వారా కొన్ని రాష్ట్రాలలో నోటిఫికేషన్ రద్దు చేయడం మరియు ఉద్యోగం చేస్తున్న వారిని తొలిగించిన సందర్భాలు ఉన్నాయని, ఇటీవల కాలంలో జార?ండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిందని, కావున మా గ్రూప్ 2 అభ్యర్థులు (92250) అందరి మనవి ఏమిటి అంటే రోస్టర్ విధానంలో ఉన్న తప్పులని సరిదిద్ది వీలైనంత త్వరగా గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని వివరించారు.

## విజయ అపర్ణ నూతనంగా బిర్లా ఓపుస్ పెయింట్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




పిఠాపురం పట్టణం విజయ అపర్ణ పెయింట్స్ నూతనంగా రామ థియేటర్ సెంటర్ లో బిర్లా ఓపుస్ పెయింట్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మరియు మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ విచ్చేశారు. అనంతరం వారి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దిన దిన అభివృద్ధి చెందుతూ మరింత వృదీలోకి రావాలని దానికి ప్రతి ఒక్కరు తోర్పాటును అందించాలని అన్నారు. విజయ అపర్ణ పెయింట్స్ యాజమాన్యం ఊటుకూరీ దుర్గ ప్రసాద్, ఆడబాల వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటివరకు తమకు ఎంత తోడ్పాటున అందించారో, అలాగే ఇప్పటి నుండి ఈ షాప్ నందు కూడా అలాగే ప్రజల తోరపాటు అందించాలని, అలాగే సరసమైన ధరలకే అన్ని అందుబాటులో ఇక్కడ లభిస్తాయని దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చెల్లుబోయిన సతీష్, గోదావరి పీబీసీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్, స్టేట్ హెడ్ సుమన్ రెడ్డి, ఏరియా మేనేజర్ అప్పల రాజు, శివ ఆదిత్య ఫ్రాంచేజస్ మేనేజర్, వసీం మార్కెటింగ్ మేనేజర్ కుటుంబ సభ్యులు పెయింటింగ్ కాంట్రాక్టర్స్ ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లో పట్టబుద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి.

### ఇన్చార్జి తాసిల్దార్ ఏ ఈ ఆర్ ఓ కే కుశరాజ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఈ నెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏలేశ్వరం ఇంచార్జ్ తహసిల్దార్, ఏ ఈ ఆర్ ఓ కె కుశరాజ్ తెలిపారు. మండలంలో 1921 మంది వాటర్లు ఉండగా మూడు బూతు లలో ఎన్నికలు జరుగుతాయి అన్నారు. నెంబర్ 16 వ బూతు ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం, 17 వ బూతు రమణయ్యపేట ఎంపీపీ స్కూల్, 18 వ బూతు ఎర్రవరం ఎంపీపీ స్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క వాటర్ కు బూత్ నెంబరు, సీరియల్ నెంబర్ తో కూడిన స్లిప్పు లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సిరిపురం గ్రామంలో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించదానికి మండల వ్యవసాయ అధికారి, బి జ్యోతి రైతు సేవా కేంద్రాన్ని సందర్శించినారు..రైతులు నమోదు కోసం త్వరపడాలి అని తెలిపినారు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందేందుకు చివరి తేదీ ఈ నెల 25 వ తారీఖు కావున రైతులు త్వరితగతిన మీ భూమి గల గ్రామ రైతు సేవా కేంద్రానికి వెళ్లి నమోదు చేసుకోవాలి. ఇప్పటికే ఏలేశ్వరం మండలంలోని 4000 పై చిలుకు రైతులు ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య పొందదానికి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందడం ద్వారా ఇవీ ప్రయోజనాలు.. 2025–28 సంవత్సరం నుంచిఅన్ని ప్రభుత్వ పథకాలను పొందే దుకు ఇదే అర్హతగా పరిగణిస్తారు. పీఎం కిసాన్, అన్నదాత–సుఖీభవ, వడ్డీ లేని పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, సూక్ష్మ సేద్య పరికరాలు, ఇతర రాయితీ పథకాలు పొందేందుకు దీన్ని ఆధారంగా చేసుకుంటారు.

## కుటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పే రాబత్తుల రాజశేఖరం విజయంతో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం

### జగ్గంపేట పలు విద్యాసంస్థల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట




ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరాంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట టౌన్ లో గల పలు విద్యాసంస్థల్లో పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. ముందుగా శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ లో అధ్యాపకులను ఓట్లు అభ్యర్థించి భాష్యం పబ్లిక్ స్కూల్, శ్రీ ప్రజ్ఞ ఇన్స్టిట్యూషన్స్, అక్షర కాలేజ్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం వారిని, ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజ్ వంటి విద్యాసంస్థ లోని పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న టిడిపి, 12 సంవత్సరాలుగా ప్రజా పోరాటాలు చేస్తున్న జనసేన పార్టీ, భారతదేశంలోని ఉత్తమ పరిపాలనందిస్తున్న బిజెపి పార్టీలు కలిసి కూటమిగా బలపరిచిన రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మన నియోజకవర్గానికి కావాల్సిన అన్ని పనులు పూర్తి చేయించుకోవచ్చు ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో నియోజవర్గం అభివృద్ధి పదంలో నడిపించుకుందామని అన్నారు. ముఖ్యంగా నాకు రాజకీయ శిష్యులు సౌమ్యుడు, 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా రాజకీయ సేవ చేస్తున్న రాజశేఖరం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బస్వా చిన బాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, న%శీ%డ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలి

ప్రజా భూమి జగ్గంపేట



ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం ను గెలిపించాలి అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభ్యర్థన చేశారు కూటమి పార్టీ తరుపున పోటీ చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని....జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాఠశాల లో ఉన్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ను కోరారు....శుక్రవారం తొలుతగా శ్రీ చైతన్య , భాష్యం, శ్రీ ప్రజ్ఞ స్కూల్స్, హై స్కూల్,రాష్ట్ర ప్రభుత్వ పెన్సనర్స్ సంఘం , జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ వద్దకు వెళ్ళి ఆ ఉపాధ్యాయులను అభ్యర్థించారు.నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చెయ్యడమే నా లక్ష్యంఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ని మొదటి స్థానం లో నిలబెట్టి గెలిపించాలి అని నా అభ్యర్థన..ఇక రాజశేఖర్ గురించి చెప్పాలి అంటే గ్రాడ్యుయేట్,అలాగే సేవా తత్పరుడు ,నా శిష్యుడు,... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునా అభ్యర్థన తరపున ఎమ్మెల్సీఅభ్యర్థి గా అవకాశం కలిపించారు నేను గత ఎన్ని కలలో 4అంశాలు విద్య, వైద్య, నీరు, పరిశ్రమలు.వంటివి ఇచ్చిన హామీ మేరకు నా ప్రయత్నం లో భాగంగా.....మీరు అందరూ కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి రాజశేఖరం కు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను అన్నార జూనియర్ కాలేజీ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పూలమాలలతో సన్మానం చేశారు.

## కొండ రాజులు పండుగకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో గోకేడ ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు గోకేడ వారి పొలాలలో జరిగిన కొండరాజుల బాబు పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, గోకేడ రాజా,గంధం ప్రభాకర్, ఎల్లపు దొరబాబు, కాకిలేటి బాబ్జి, కాయల మణికంఠ, సత్యం శెట్టి గణేష్,ఆరినే రాజేష్, దేగల విజయ్, పాఠం శెట్టి రమేష్, మాదారపు వీరబాబు, సూరపరెడ్డి నరేష్,గోన శివ,పుర్రె



శ్రీను, బాబ్జి, నాగు, రాజనాల శ్రీను, నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొన్నారు

## జగ్గంపేట నియోజకవర్గ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కరుటూరి వీర్రాజు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా సీనియర్ వైసీపీ నాయకులు కరుటూరి వీర్రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. తనకు ఈ పదవి వచ్చేందుకు కృషిచేసిన జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం, యువ నాయకులు తోట రాంజీలకు కారుటూరి వీర్రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైసిపి పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమితులైన కరుటూరి వీర్రాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## 80 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



సామర్లకోట నుండి గోకవరం వెళ్లే రోడ్డు నుండి కాపు కళ్యాణ మండపం, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం, మోడల్ డిగ్రీ కాలేజ్, శ్రామిక నగర్ కి కనెక్టివిటీ రోడ్డు 80 లక్షల రూపాయల గ్రాంట్ తో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డి ఈ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తితో కలిసి పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మించడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంతృప్తి చేశారు. మిగతా రోడ్డు పనులను ఎక్కడ రాజీ లేకుండా తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చినబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, కాంట్రాక్టర్ గంగాధర్, కోండ్రోతు శ్రీను, బొడ్డేటి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి పీహెచ్సీలో గర్భవతులకు వైద్య పరీక్షలు

## పౌష్టికాహారం అందజేసిన ఆలయ చైర్మన్

ప్రజాభూమి లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యాధికారి వెంకట చిరంజీవి గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు పలు సూచనలు సలహాలను అంద జేశారు. గర్భవతులు తప్పనిసరిగా నెలసరి టీకాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే వేయించుకోవాలన్నారు. ప్రసవాలను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా లేపాక్షి వీరభద్ర ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రహ్మణ్యం , సి హెచ్ ఓ సీతాలక్ష్మి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృభాషను కాపాడాలి:మండల విద్యాశాఖ అధికారి గంగప్ప

ప్రజా భూమి, హిందూపురం టౌన్



మాతృభాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగప్ప మాట్లాడుతూ, 1952 లో అప్పటి పాకిస్తాన్ ఇప్పటి బంగ్లాదేశ్ తమ మాతృభాషను బెంగాలీగా ప్రకటించాలని ఉద్యమం చేసి కొంతమంది ప్రాణాలు అర్పించారని, ఆ తర్వాత పాకిస్తాన్ 1956లో దిగివచ్చి ఉర్దూ, బెంగాల్ భాషలను జాతీయ భాషగా ప్రకటించారని తెలిపారు. యునెస్కో 1999లో బాంగ్లాదేశ్ కోరిక మేరకు ఇతర దేశాలు ఒప్పుకొని ప్రపంచ మాతృభాష దినోత్సవాన్ని ఫిబ్రవరి 21న జరుపుకోవాలని ప్రకటించినట్టు తెలిపారు. 2000 సంవత్సరం నుంచి ప్రపంచం మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రతి వ్యక్తి మాతృదేవతను ఏ విధంగా కాపాడుతారు అదేవిధంగా మాతృభాష ను కూడా కాపాడుకోవాలని లేకపోతే తెలుగు భాష కూడా అంతరించిపోతోందని, ప్రతి సంవత్సరము కొన్ని భాషలు అంతరించిపోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని గొప్పదనాన్ని తీయదనాన్ని గురించి పాటలు పాడి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కష్టం వస్తే ఆదుకునే ప్రభుత్వం తమదే

## ప్రభుత్వమే రైతుల నుంచి టమోటా కొనుగోలు చేయడం హర్షణీయం

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము




రైతులకు కష్టం ఉందంటే అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తమ ప్రభుత్వం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో టమోటా పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న తరుణంలో.. ప్రభుత్వమే పంట కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో వేలాది మంది రైతులు టమోటా పంట సాగు చేస్తుంటారని ధరలు బాగా ఉన్నప్పుడు ఎంత లాభం వస్తుందో ధరలు లేకపోతే రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతింటారన్నారు. ఈ పరిస్థితులను తాను దశాబ్దకాలంగా చూస్తున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గతంలో ప్రభుత్వం మార్కెట్లో ధరలు నియంత్రణ కోసం ప్రయత్నం చేసిన సందర్భాలు చూశామని..కానీ తొలిసారి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం టమోటా ధరలు పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం కిలో రూ.8 చొప్పున కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ పంటను రైతు బజార్లకు తరలించి సామాన్యులకు తక్కువ ధరకే విక్రయించేలా ప్రణాళికలు చేసిందన్నారు. అంతే కాకుండా ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని పథకాల ద్వారా టమోటా కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించినట్టు వివరించారు. దీని వలన రైతులకు కిలో టమోటా సుమారు 10 నుంచి 15 రూపాయల వరకు రైతులకు అందుతోందన్నారు. అంతే కాకుండా టమోటా ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా తరలించి రైతులకు గిట్టుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆలోచన అంతా రైతులకు ఏవిధంగా మేలు చేయాలన్న విధంగానే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# డివిజన్లో రైల్వే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించండి

## - గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే జి.జయరాం

ప్రజాభూమి, అనంతపురము

రైల్వే డివిజన్ పరిధిలో సమస్యలపై సత్వర చర్యలు తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. గుంతకల్ పట్టణంలోనే రైల్వే డివిజన్ కార్యాలయంలో శుక్రవారం గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తతో అనంతపురం ఎంపీతో పాటు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ డివిజన్, గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి రైల్వే సమస్యలను, డివిజన్లో ముఖ్యమైన స్టేషన్లో నిలపవలసిన ట్రైన్లను, కొనసాగించవలసిన ట్రైన్లను గతంలో ఇచ్చినటువంటి ఉత్తరాలపై ఎంతవరకు అనుమతులు వచ్చాయని, అవసరమైనటువంటి చోట రైల్వే అండర్ పాస్ నిర్మించాలని, రైల్వే ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికలు సమర్పించాలని డిఆర్ఎంకి సూచించారు. డివిజన్లో రైల్వే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేలు కోరారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, గుంతకల్ పట్టణంలో రోజురోజుకు పట్టణం విస్తరించిందని, దానికి అనుగుణంగా అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించాలని, జాతీయ రహదాలకు భవిష్యత్తు అనుగుణంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, దానికి అనుగుణంగా రైతుల వద్ద నుండి కావలసిన భూమిని రెవెన్యూ అధికారులతో మాట్లాడి, రైతులకు రావలసిన డబ్బును త్వరగా ఇప్పించాలని ఎంపీ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి, రైల్వే బోర్డు మెంబర్ ముత్యాల శివప్రసాద్, ముష్టు భాస్కర్ మున్సిపల్ కమిషనర్, నదీ మహమ్మద్ టిపిఓ, సత్తార్ రైల్వే అధికారులు, సిబ్బంది, తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుబడి-అగ్రి షో కార్యక్రమానికి తరలిరండి-జిల్లా రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

-రాప్తాడు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత
శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు కార్యక్రమం
-తరలి రానున్న 300కంపెనీలు, శాస్త్రవేత్తలు
-రైతులకు ఇది చక్కటి అవకాశమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాభూమి, రాప్తాడు





రాప్తాడు మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన జాకీ స్థలంలో నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న రైతుబడి అగ్రిషో కార్యక్రమానికి తరలిరావాలని జిల్లా రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలో అత్యాధునిక వ్యవసాయ సమాచారంతో రైతుబడి ఆధ్వర్యంలో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన రైతుబడి అగ్రి షో ఏర్పాటు చేశారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు రాప్తాడు వద్ద ఈ కార్యక్రమం జరుగనుంది. సుమారు 300 కంపెనీలు, 1000కి పైగా నూతన వ్యవసాయ అంశాలు వివరించేందుకు ఈ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్నాయి. ఉమ్మడి అనంతపురంతో పాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో రైతులు హాజరయ్యే విధంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులకు, అధికారులకు, కంపెనీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వీలనైంత ఎక్కువ మంది రైతులు ఈ కార్యక్రమానికి వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పరికరాలు, డ్రోన్ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, మెక్కలు, నానో టెక్నాలజీ, శాటిలైట్ సాయిల్ టెస్టింగ్, ఆటో స్టార్టర్, ఫెన్సింగ్, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు పాల్గొంటున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, పట్టు పురుగుల, మేకలు-గొర్రల పెంపకం వంటి ఇతర అంశాల గురించి కూడా సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేసుకోవడంతో పాటు.. కష్టాన్ని తగ్గించుకొని, లాభాన్ని పెంచుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతోఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, సర్పంచ్ సాకే తిరుపాల్ , గోనిపట్ల శ్రీనివాసులు ,పామెల్ల కొండప్ప ,ఎస్సీ సెల్ ముత్యాలు , రామినేపల్లి రాము , సాకే అనిల్, ఉప్పరపల్లి రాముడు ,నాగేష్ నాగభూషణ కంపెనీల ప్రతినిధులు, అధికారులు , రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ టెండర్ ఆమోదంపై వైసీపీ అభ్యంతరం

-అజెండాలోని 10 అంశాలను రద్దు చేయాలని చైర్మన్ కు డీసెంట్
-పార్టీలకతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం
-కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ రమేష్ కుమార్ పిలుపు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో ఉన్న కరువు నిధులను కరిగించడానికి అంచనాలకు మించి అధికారులు అంచనాలు వేయడంతో పాటు ఒకే వ్యక్తి సిద్ధం చేసిన అంచనాలకు మించి 4.5 శాతం ఎక్కువ వేసిన టెండర్ ను ఎలా ఆమోదించారని, అజెండాలో ముందు తెలిసిన ఈ పది అంశాలపై తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు వైసిపి ఫ్లోర్ లీడర్ అసిఫుల్లా పేర్కొంటూ, పార్టీ తరఫున డీసెంట్ నోటీసును మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కు అందించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 30 అంశాలతో కూడిన అజెండాతో పాటు 9 అంశాలతో ప్రత్యేక అజెండా, ఒక అంశంతో టేబుల్ అజెండాను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి నూతనంగా చైర్మన్ బాధ్యతలను చేపట్టిన మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, కౌన్సిలర్ గా తనకు సుదీర్ఘ అనుభవం ఉందని, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తనకు మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అందరం కలిసి అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు అజెండాను సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఫ్లోర్ లీడర్ ఆసిఫుల్లా తో పాటు కౌన్సిలర్ శివ లు మాట్లాడుతూ, పురపాలక సంఘంలో దాదాపు రూ.2 కోట్లకు పైగా కరువు నిధులు ఉన్నాయి, ఈ నిధులపై కన్నేసిన అధికార పార్టీ నాయకులు నీటి సమస్యలు తెరపైకి తీసుకొచ్చి ఆ నిధులను కరిగించడానికి వివిధ పనుల నిమిత్తం అంచనాలను సిద్ధం చేసి, ఈ పనులను ఒకే గుత్తేదారుడికి, అది కూడా అంచనాల కన్నా 4.5 శాతం అధికంగా వేసిన టెండర్ ను ఎలా ఆమోదించాలన్నారు. ఒకే టెండర్ వేస్తే టెండర్ నిబంధనల మేరకు రద్దు చేయాల్సి ఉన్నప్పటికీ ఏ ఉద్దేశంతో కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చారని అధికారులను ప్రశ్నిం చారు. టెండర్ నిబం ధనలు చెప్పాలని కమి షనర్ ను వారు కోరారు. కరువు నిధులను వాటాలు వేసుకొని పంచుకోవడానికి కోసమా ఈ పనులను ఒకే గుత్తే దారుడికి కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. వాటాలు ఎవరికి ఎవరు ఇచ్చారు చెప్పాలంటే టిడిపి కౌన్సిలర్లు పట్టు పట్టారు. 7వ వార్డు కౌన్సిలర్ నాసిరాబాను వైసిపి పార్టీలు గెలిచినప్పటికీ బాలకృష్ణ సమక్షంలో టిడిపి కండువా వేసుకోవడం వల్లే తన వార్డులో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న మురుగు కాలువ నిర్మాణ పనులు పూర్తి అయినాయని, పోడియం ముందు వచ్చి చెబుతూ బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ విషయంపై వైస్ చైర్మన్ జబీవుల్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. 7వ వార్డులో ఉన్న మురికి కాలువ నిర్మాణం కోసం వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే నిధులు కేటాయించడం తో పాటు పనులు సైతం ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు పూర్తి అయితే దానికి పార్టీ మారితేనే అభివృద్ధి జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ విషయంలో వీరిద్దరి మధ్య కొద్దిసేపు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వైస్ చైర్మన్ జబీవుల్లా తనకు క్షమాపణ చెప్పాలని కౌన్సిలర్ నాసిరాబాను డిమాండ్ చేశారు. ఒక పార్టీ గుర్తుతో గెలిచి డబ్బుకు అమ్ముడు పోయిన కౌన్సిలర్ కు ఎందుకు క్షమాపణ చెప్పాలంటూ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ విషయంలో సభలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. చివరకు చైర్మన్ రమేష్ కుమార్ కలుగచేసుకొని సభను సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. అజెండాలోని ఇతర అంశాలపై చర్చించి మిగిలిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# "సోషల్ మీడియా"ల్లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



సోషల్ మీడియా గ్రూపుల్లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. ఆదేశించారు. శుక్రవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్కోఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తాను, జిల్లా ఎస్పీ నిర్వహిస్తున్న సోషల్ మీడియా గ్రూపులో జిల్లా అధికారులు భాగస్వాములు కావాలన్నారు.ఇటీవల కాలంలో యువత ఎక్కువగా ఇంస్టాగ్రామ్ లో రీల్స్ చూస్తూ కాలాన్ని గడుపుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం అందిస్తున్న ముఖ్య సమాచారాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా వారికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. నాశ ముక్త భారత్ అభియాన్ కింద అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి డి-అడిక్షన్ వార్డుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వార్డుకు సంబంధించి ఖాళీలను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరిండెంట్ కు సూచించారు. వివిధ శాఖలకు చెందిన హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అక్కడ ఉన్న కెమెరాలు పని చేసేలా చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రెండు వారాల్లోపు కలెక్టరేట్ కు, ఎస్పీకి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. వాటికి ఐ.పి.అడ్రస్ ఇచ్చి ఆ ఫీడ్ ను జిల్లా ఎస్పీ, కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు పంపించాలన్నారు. జిల్లాలోని యువతకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్న జిల్లాఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నాం : జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జనవరి 17వ తేదీ నుంచి ఈరోజు (శుక్రవారం) వరకు మూడు కేసులు నమోదు చేశామని, మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపామని, వారినుండి 5.100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ గంజాయిని వారు మహారాష్ట్ర లోని సోలాపూర్ రైల్వే స్టేషన్, ఒరిస్సాలోని భువనేశ్వర్ రైల్వే స్టేషన్ వద్ద వుండే గంజాయి విక్రేతల నుండి వారు కొనుగోలు చేసి అనంతపురం, గుంతకల్ ప్రాంతాలలో ప్యాకెట్లుగా మార్చి విక్రయించడం జరుగుతోందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1972 పై పోస్టర్లు తయారు చేస్తున్నామని, ఆ నంబర్ కి సమాచార అందించే వారివివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టల్లో కూడాసీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిటిసి వీర్రాజు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనే యులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్,డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి హెచ్ సూపరిండెంట్ డా.వెంకటేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జేఎన్టీయూ,ఎస్కేయు అధికారులు,ఆర్ ఎం ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

## -పలు భాషల్లో ప్రసంగించి ప్రశంసలు అందుకున్న విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్-ఎస్, భాషా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా. శ్రీ లక్ష్మి హాజరై ప్రసంగించారు. ప్రపంచంలో అనేక భాషలు ఉన్నప్పటికీ ఇందులో ఎన్నో భాషలకు లిపి లేకపోయినా ఆయా భాషలు మాట్లాడే ప్రజలు ఎంతోమంది ఉన్నారని, వారి మాతృభాషలోనే తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలుగుతున్నారని తెలిపారు. మాతృభాష వల్ల సృజనాత్మకత పెంపొందుతుందన్నారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాష ల ప్రాశస్త్యాన్ని అధ్యాపకులు డా. హేమామారతి, నుషారత్ భాను, ఎం.ఆర్. ఉపేంద్ర వివరించారు. తదనం తరం విద్యార్థులు పలు భాషల్లో తన అబి ప్రాయాలను వెల్లడించారు. దేవిక, మదీహా, శ్రీవల్లి, తేజ బాయ్, ఫజీలా, కీర్తన, పవిత్ర లు వరుసగా కన్నడ, హిందీ, తమిళ్, లంబాడి, ఆంగ్ల, తెలుగు భాషల్లో అద్భుతంగా ప్రసంగించి అందరినీ ఆకట్టుకున్నారు. దాదాపు పది భాషలు మాట్లాడే విద్యార్థులు కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా కొనసాగడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రంగనాయకులు, అధ్యాపకులు శ్రీధర్, ఎల్. ఆర్. రమేష్, పార్వతి, సుమంగళి, భోజప్ప, రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



## వైకాపా విద్యార్థి విభాగ అధ్యక్షులుగా పోరెడ్డి జస్వంత్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగ న్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల విద్యార్థి విభాగ అధ్య క్షులుగా పోరెడ్డి జశ్వంత్ రెడ్డి (నాని) నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన వైఎస్. జగన్మో హన్ రెడ్డికి, వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్.భాస్క ర్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైఎస్.మదన్మో హన్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా అన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అన్నారు.

## దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

### ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ పరిధిలోని యరగుడిపల్లె లో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వహిస్తున్న లార్వా సర్వే ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని, ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాల ని, ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటుకు గురికా కుండా దోమ తెరలు వాడాలి అని డాక్టర్:ఖాజా మొద్దీన్ అన్నారు. కార్యకమములో డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య కార్యకర్త నాగమణి ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గోవింద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు: బద్దెల శ్యామ సుందర రెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం వైసీపీ సీనియర్ నాయకుడు బద్దెల శ్యామ సుందర రెడ్డి ఈ రోజు ఎమ్మెల్సీ డి. సి.గోవింద రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ శుభమస్తు షాపింగ్ మాల్ అధినేతలు పోలి రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు. అంతకు మునుపు బద్వేలు మునిసిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి మరియు బద్వేలు వైసీపీ నాయకులు గోవింద రెడ్డి గారికి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ఒంటిమిట్ట



మండల పరిధిలోని కొత్త మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో వివిధ ప్రభుత్వ పాఠశాల నుంచి దాదాపు 150 మంది విద్యార్థులు 12 అంశాలలో 24 విభాగాల యందు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అనేక పోటీలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడం జరిగింది పెద్దల ఉపన్యాసాలు విద్యార్థులకు ఎన్నో విషయాలను తెలియజేశాయి ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగలక్ష్మి గారు మాట్లాడుతూ భాషల యొక్క విలువల గురించి భాషను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను గురించి ఎంతో చక్కగా తెలియజేశారు. జానపద గీతాల నృత్య ప్రదర్శన విద్యార్థులను చక్కగా అలరించింది. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారం అయ్యేలా చూడండి

### జిల్లా అదనపు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మార్చి 8 వ తేదీన జరిగే లోక్ అదాలత్ చక్కగా విజయవంతం అయ్యేందుకు అందరూ తగు జాగ్రత్తలు తీసుకో వాలని రాజంపేట జిల్లా అదనపు న్యాయమూర్తి ప్రవీణకుమార్ అన్నారు. రాజంపేట కోర్టు భవనమందు శుక్రవారం సాయంత్రం పోలీస్ అధికారుల తో సమావేశమై లోక అదాలత్ లో వీలైనన్ని కేసులు రాజీ మార్గము ద్వారా పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశములో సీనియర్ సివిల్ జడ్జి కేశవ జూనియర్ సివిల్ జడ్జి భార్గవి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ ఏ పి పి రసూల్ రెహానా పోలీస్ ఇన్స్పెక్టర్లు అలీ మన్నూరు వెంకటేశ్వర్లు రైల్వేకోడూరు రాజా రాజంపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాదరెడ్డి పోలీస్ సిబ్బంది రమణ మణిరత్నం శ్రీనివాసులు కోర్టు సిబ్బంది రమణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత

### - ధ్యానంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె




ధ్యానంతో శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, దీంతో ఆరోగ్యవంతమైన జీవితం ఏర్పడుతుందని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, లలితా పాల్గొని ధ్యానం ప్రయోజనాలు, మానసిక శాంతి, ఒత్తిడి నియంత్రణ అంశాలను విద్యార్థులకు వివరించారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా తమ జీవితాల్లో కొత్త ఆశలు, ప్రేరణలు, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ధ్యానం పట్ల అవగాహన పెరిగి, మానసిక, శారీరక, సామాజిక ఆరోగ్యం మెరుగు పరిచేందుకు మార్గాన్ని నిరుపణ చేస్తాయని తెలిపారు.

## చైర్మన్ వార్డులోనే పోటీ చేసి గెలుస్తా, నువ్వు రాజీనామాకు సిద్ధమా

### నీ వార్డులో గెలవ లేకపోతే బీటెక్ రవి, నేను రాజకీయ సన్యాసం చేస్తాం చైర్మన్ వరప్రసాద్ కు సవాల్ విసిరిన రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి

ప్రజాభూమి, పులివెందుల



మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాటలు చెప్పడం కాదు నీకు దమ్ముంటే నీ వార్డులో కౌన్సిలర్ పదవి కి రాజీనామా చేస్తే నీమీద గెలుపుకు నేను చాలు అని రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి షేక్.మహ బూబ్ బాషా అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైర్మన్ వరప్రసాద్ మీద నేనే పోటీ చేస్తాను నేను నీ వార్డులో ఓడిపోతే నేను మా ఇంచార్జ్ బీటెక్ రవి శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తామని, నీకు దమ్ము ధైర్యం ఉంటే మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి గెలువు చూద్దాం అని సవాల్ విసిరారు.నీకు మా ఇంచార్జ్ బీటెక్ రవి అంత దూరం అవసరం లేదు నేనున్నాను అని ఆయన ఎద్దేవ చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక పులివెం దులలో ఎక్కడ మట్కా అనేది లేదు మీ ప్రభుత్వం లోనే మట్కా విచ్చలవిడిగా జరిగింది అన్నారు. మా ప్రభుత్వం వచ్చాక మా నాయకుడు బిటెక్ రవి మట్కా మీద ఉక్కుపాదం మోపాలని పోలీసులకు చెప్పడం జరిగింది అన్నారు.వైకాపా ప్రభుత్వంలో మట్కా డబ్బుల కోసం పులివెందుల పోలీసు స్టేషన్లలో మట్కా డేనియల్ కి పంచాయితీలు చేసిన విషయం మర్చిపోయావా వరప్రసాద్ అని ఆయన గుర్తు చేశారు.పులివెందులలో మట్కా, పేకాటలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నా యి అనే ఉద్దేశ్యంతో మా నాయకుడు బీటెక్ రవి పోలీసుల ద్వారా మట్కాను, జూదాన్ని కూకటి వేళ్ళతో పెకలించడం జరిగిందని అది మీకు కనిపించలేదా అన్నారు.మట్కా డబ్బులతో పార్టీ ఫ్లెక్సీలు వేసుకునే నువ్వా మాట్లాడేది. పులివెం దుల పట్టణంలో నగిరిగుట్ట, ఎర్రగుడి పల్లె, తదితర ప్రాంతాలలో నీళ్లు లేక అల్లాడుతున్న పరిస్థితులలో ఆ వార్డు ప్రజలు మా నాయకుడు బీటెక్ రవిని కలసి అడిగితే వెంటనే ఐదు బోర్లు వేయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరా లలో కోట్ల రూపాయలు వృధా చేసింది మీరు కాదా అన్నారు. బాగా ఉన్న కాంప్లెక్స్ భవనాలను పగల గొట్టి కట్టేందుకు, రింగ్ రోడ్డు చుట్టూ రాజశేఖర్ రెడ్డి బొమ్మలను పెట్టేందుకు, గరండాల్ వంకలో కోట్ల రూపాయలు పోసింది మీరు కాదా అన్నారు. పులివెందుల ఎక్కడే కానీ అభివృద్ధి జరగలేదని డబ్బులు మాత్రం కోట్ల రూపాయల అయిపోయా యన్నారు. చైర్మన్ గా ఉన్నందుకు ప్రజల బాగోగు లు చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో కాశీం వలి, బాబా ఫక్రుద్దీన్, అంబకపల్లె మునయ్య, బాబు రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె




అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య వ్యక్తగా ప్రిన్సిపాల్ డాక్టర్ యోగాంజనేయులు పాల్గొని మాట్లాడారు. మాతృభాషకు ఆయువు పోయడం ద్వారా ఆయా జాతుల మనుగడకు దోహదం చేసినవారవుతామని తెలిపారు. అలాగే అధ్యాపకురాలు డాక్టర్ నాగలక్ష్మీదేవి మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు అమ్మపాలు ఎంత అవసరమో, ఆ బిడ్డ వికాసానికి మాతృభాష కూడా అంతే అవసరమన్నారు. ఓ వ్యక్తి సంపూర్ణ వికాసానికి తోడ్పడేది మాతృభాష ఒక్కటేనన్నారు. అమ్మ ప్రేమ కన్నా తియ్యనైనది, మాతృభాష కన్నా మధురమైనది మరోకటి లేదన్నారు. అంతేకాకుండా అధ్యాపకురాలు మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ పరభాషను ప్రేమించాలి..మాతృభాషను గుండెల్లో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను రక్షించుకోవడం బాధ్యత- డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

### - ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



మాతృభాష తెలుగును రక్షించుకోవడం మనందరి భాధ్యతని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు పండితులు ధర్నారెడ్డి, కృష్ణవేణి, పద్మజ, వెంకటరమణ, బ్రహ్మానందయ్య లను శాలువతో ఘనంగా సత్కరించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు పెంచడంలో మాతృభాష ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. మాతృభాష తల్లిపాలైతే, ఇతర భాషలు పోతపాలతో సమానమన్నారు. అలాగే పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జీఓ జారీ చేయడం చారిత్రక తప్పిదమని, తెలుగుభాష మన వారసత్వ ఆస్తి, దీన్ని కాపాడుకోవడం మనందరి భాధ్యత అన్నారు. తెలుగు మాధ్యమంలో చదివిన వారికి విద్యా, ఉద్యోగాల్లో 3 శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, మస్తాన్ వలి, నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, బద్రీ, వెంకటేష్, మహబూబ్ బాషా, రమణ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పి 4 (పబ్లిక్ ప్రవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) సర్వే కు సహకరించండి

ప్రజా భూమి:బ్రహ్మంగారిమఠం





బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగే పీపుల్స్ సర్వేని త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి శాంతి పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ ఉద్యోగులకు సూచించారు.
ఈరోజు ఆమె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంగముని రెడ్డి , డిప్యూటీ ఎమ్మార్వో జాన్సన్ తో కలిసి పీపుల్స్ సర్వేను సమీక్షించారు .ఇంటి వద్దకు సర్వే కు వచ్చిన సచివాయ సిబందికి సహకారం అందించాలని తెలిపారు.అనంతరం వారు సోమిరెడ్డి పల్లె వన్ సచివాలయాన్ని పరిశీలించి . మండల కేంద్రంలో జరుగుతన్న సర్వే ను పరిశీలించారు..

## దాడి కేసులో ఇరు వర్గాలపై కేసు నమోదు9 మంది అరెస్ట్

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని సీయోను పురం లో గురువారం సాయంత్రం జరిగిన దాడి ఘటనకు సంబంధించి కిషోర్ తో పాటు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. పట్టణంలోని 4 వార్డ్ సీయోనుపురం లో గత రెండు రోజుల క్రితం జరిగిన దాడిని మనసులో పెట్టుకొని కిషోర్ వర్గం, లక్ష్మీనారాయణ వర్గం గురువారం సాయంత్రం రాళ్లు, కర్రలు,ఇనుప రాడ్లతో ఘర్షణకు పాల్పడ్డారు దీంతో ఏడు మందికి గాయాలైనట్లు సిఐ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి డి. ఎస్. పి మురళి నాయక్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి కిషోర్, కిరణ్,సురేష్ బాబు, రమేష్, విశ్వనాథ్, విష్ణువర్ధన్, అలాగే మరో వర్గానికి చెందిన సామెల్, రవి, హరి,ప్రదీప్ లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టు ముందు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. ఎవరైనా సరే ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తి లేదని అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని సీఐ నరసింహులు హెచ్చరించారు

## వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



కీలకమైన వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ 1వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామానికి చెందిన వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి వైసిపి విద్యార్థి విభాగం లో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శి గా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉన్నారు.ఈయన సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా వినియో గించుకొనేందుకు వైసిపి అధిష్టానం రామ్ లక్ష్మణ్ రెడ్డి నీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించడం పట్ల రామ్ లక్ష్మణ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన యువత బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ భాస్కర్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి,వైఎస్ మదన్ మోహన్ రెడ్డి కి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి కి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప కి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగ వైసీపీ జెండా ఎగరవేస్తాం అదే విధంగా 2029 జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు ఎన్ని పార్టీలు ఏకమై వచ్చిన జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి చూసుకోవడం ఖాయమన్నారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలను మర్యాదపూర్వకలసిన పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి


ప్రజాభూమి, పులివెందుల



కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోటస్ పాండ్ లోని ఆమె నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు దుశ్శాలవాతో సత్కరించారు.ఈ సంద ర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పార్టీ విషయాలను ధ్రువ కుమార్ రెడ్డిని అడిగి ఆమె తెలుసుకున్నారు. వచ్చేఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని ధ్రువకుమార్ రెడ్డి కి సూచించారు.

## పి 4 సర్వేకు ప్రజలు సహకరించండి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో (పి4 )ప్రతి ఇంటికి అభివృద్ధి. ప్రతి జీవితానికి ప్రగతి సర్వేకి ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాల ని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు.నిరుపేదలైన ప్రజలకు సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక, మౌళిక సదుపాయములు కల్పించుట పి 4 ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యథాతథంగా ఉంటాయని కావున ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది ఫిబ్రవరి 20 వ తేది నుండి మార్చి 02 వ తేది వరకు మీ ఇంటి వద్దకు వచ్చినపుడు మున్సి పాలిటీలోని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరు మీయొక్క సమాచారమును ఇవ్వాలని ఆయన కోరారు

## బీసీ కాలనీ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



### సబ్ యూనియన్ అధికారి ఆర్ నాగేందర్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సబ్ యూనిట్ లోని తర్లుపాడు లోని బీసీ కాలనీ లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈకార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతగురించిన అవగాహన. చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని,తద్వారా దోమ లను నిర్మూలించుకోవచ్చునని డెంగ్యూ, మలేరియా మొదలైన వ్యాధులు రాకుండా దోమతెరలు వాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ తు లసి ప్రసాద్ హెచ్ వి నా గేశ్వరమ్మ, ఏఎన్ఎం రాధాదేవి పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం శతవసంతాల విద్యావనం జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ వేడుకలు పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన. ఘనంగా నిర్వహించారు. జీవన విధానంగురించి. శతకాలు. .కవితలు. సాహిత్యం.అత్యంత ప్రాధాన్యత కలిగి మానవ జీవన విధానాన్ని నిర్దేశించిన విషయాన్ని మాట్లాడిన వక్తలు ఒ.వి.వీరారెడ్డి. బి.ఉమాదేవి. యస్.బాస్కరెడ్డి. పి.వెంకటేశ్వర్లు. సమీఉల్లా ప్రసాద్స్వామి. తెలియజేశారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు.బాషా సౌరభం విభాగంలో ఉపన్యాసాలు..లఘునాటికలు.నిజజీవితంలో మాతృభాష వినియోగం విభాగంలోకథలు. పాటలు..పద్యాలు.. వక్తృత్వము.. స్థానిక వనరులను వినియోగించి భోధన అభ్యసన సామాగ్రి తయారీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించి..విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో.. సక్రునాయక్.జె.సునీత.డి.ఎలిజబెత్ రాణి వెంకట్రామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. తదితర ఉపాధ్యాయులు.సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు

## మిర్చి రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం భరోసా

### బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిర్చి రైతుల సమస్యను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లగా మిర్చి రైతులకు అండగా నిలబడేందుకు కేంద్రం హామీ ఇవ్వడం జరిగినది అని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ తెలిపారు.మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులు పండించిన పంటలో 75% కొనుగోలుకు కేంద్రం అంగీకారం తెలిపినది.క్రితంలో ఇది 25% మాత్రమే ఉండేది.ఉత్పత్తి వ్యయానికి మార్కెట్ ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భరించేందుకు కేంద్రం అంగీకరించినది.మిర్చి వ్యాపారులు,రైతులుతో తరచూ సమావేశాలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలపటం జరిగినది.మిర్చి క్వింటా ఉత్పత్తి వ్యయంగా సుమారుగా ?11600 రూపాయలగా నిర్ధారించటం జరిగినది.క్వింటాకు అంతకుమించిన రేటు రైతులకు ఇవ్వాలని కేంద్రానికి సూచించటం జరిగినది. మిర్చికి సరళీకృత అంతర్జాతీయ మార్కెట్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి సూచించడం జరిగినది. ఆయన అన్నారు

## విద్యార్థులు పాఠశాల దశలోనే పర్యావరణ జీవనశైలి అలవర్చుకోవాలి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం.నుంచే పర్యావరణహిత జీవనశైలిని అలవరుచుకో వాలని ఏపీఎన్జీ సి స్టేట్ డైరెక్టర్పి. స్రవంతి అన్నారు. శతవసంతాల విద్యావనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ విద్యపై ప్రభుత్వవిద్యార్థులకు. శిక్షణఇస్తున్నామన్నారు. పాఠశాలల్లో ఎకో క్లబ్బులు ఏర్పాటు చేసి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచటం ద్వారా పర్యావరణ పరిరక్షణలో విద్యా ర్థులను భాగస్వాముల్ని చేస్తామన్నారు. పర్యావరణంపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ప్రకాశం జిల్లా ఏపీఎన్జీసి కోఆర్డినేటర్ యం. సజీవరాజు, మార్కాపురం మండల విద్యాధికారులు బి. రాందాస్ నాయక్, కె. శార్వాని ఏపఎన్జీ సి మండల సమన్వయకర్త ఒ. వి.రవి శేఖర్ రెడ్డి , ప్రదీప్ కుమార్. .యస్. బాస్కరెడ్డి. డి.ఎలి జబెత్రాణి పి.వెంకటేశ్వర్లు.. అల్లూరయ్య.. బి.ఉమాదేవి. తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏపీ ఎన్జీ సి డైరెక్టర్.స్రవంతి రెండు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు తమ భాగస్వామ్యం ఉండేలా స్ఫూర్తి నింపారు.

## సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశంకి రావాలి:




### ఎంపీపీ చల్లా గంగాదేవి

ప్రజాభూమి ,వేముల

వేముల మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి అన్నారు.శుక్రవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22వ తారీకు అనగా నేడు శనివారం ఉదయం 10:30 నిమిషములకు, వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని కావున,మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని అన్నారు.

## మాతృభాష గొప్పతనాన్ని భావి తరాలకు అందించాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



తెలుగు భాష అజంత భాషని, ఎంతో అందమైన మన తెలుగు భాష గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతో ఉందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సాదు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా స్థానిక మున్సిపల్ గాంధీ పార్కులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పట్టణంలోని భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశమై తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడారు.ఈ సమావేశంలో అధికారభాష సంఘ పూర్వ సభ్యుడు తవ్వా వెంకటయ్య, తెలుగు భాషాభిమాని ఆరవేటి రాజా కాశివారపు వెంకటసుబ్బయ్య కొత్తపల్లి శీను జానపద గాయకుడు ఖమ్మం పామిలేటి, సహదేవుడు, నాగు మల్ల విశ్వప్రసాద్ కాళే దేవానంద్ డాక్టర్ తవ్వ సురేష, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు, మానసిక ఒత్తిడి పై అవగాహన: మానసిక ఒత్తిడి జయిస్తే - విజయం మన సొంతం

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ త్రివేణి అధ్యక్షతన పరీక్షలు - మానసిక ఒత్తిడి అనే అంశం పై శుక్రవారం విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడితే విజయం మన సొంతం అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రీల్ హీరోలకు కాకుండా రియల్ హీరోలైన మన తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొంతమంది కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరిన వారి గురించి భౌతికంగా దివ్యాంగురాలు అయిన ఐఏఎస్ బాల లత, అక్షయ కుమార్ ఐపీస్, కృష్ణతేజ ఐఏఎస్ లు విజేతలైన వారి గురించి,వారు శ్రమించిన విధానాన్ని వివరించారు. పరీక్షలు ఎలా రాశావాని పబ్లిక్ అడుగుతారు కాబట్టి వీటిని పబ్లిక్ పరీక్షలు అంటారు అని ఆ సమయంలో సహజం గానే విద్యార్థి పై ఒత్తిడి పెరుగుతుంది. ఒత్తిడి మంచిదే గాని పరీక్షలపై ప్రభావం చూపేలా ఉండకూడదు అని, తల్లిదండ్రులు కూడా పరీక్షలు అనే భయాన్ని విద్యార్థి పై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒత్తిడి కి గురికాకుండా తగిన సమయాన్ని విశ్రాంతి, నిద్ర, కొంత సమయాన్ని పరీక్షలకు కేటాయిస్తూ పరీక్షలకు వెళ్లే ముందు ఎలాంటి గందరగోళం కి గురి కాకుండా కొత్త విషయాలు కాకుండా ఇంతవరకూ ఏవైతే బాగా చదివి ఉంటామో అవే మరోసారి జ్ఞాపకం తెచ్చుకోవడం ఎంతో ప్రయోజనం అన్నారు. అలాగే పరీక్షల సమయంలో తీసుకోవలసిన మసాలాలు, జంక్, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు కాకుండా, మజ్జిగ, టెంకాయ నీరు, సులువుగా జీర్ణం అయ్యే ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

## నాటు సారా రహిత పులివెందుల గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### నవోదయం 2.0 పోస్టర్లను ఆవిష్కరించిన తహసిల్దార్, సిఐ లు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులను సారా రహిత పులివెందుల గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహశీల్దార్ నజీర్ అహ్మద్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి, అర్బన్ సీఐ నరసింహులు అన్నారు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను వారు ఆవిష్క రించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో సారాను నిర్మూలించేందుకు నవోదయం2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద న్నారు. నాటు సారా గ్రామాలను ఏ,బి,సి లాగా విభజించి ప్రతిరోజు గ్రామాలలో పర్యటిస్తూ నాటు సారా వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో కల్లూరు పల్లె తాండ, పులివెందుల పట్టణంలో నగిరిగుట్ట, లింగాల మండలం అంబకపల్లె, వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె లో ఏ బి సి కేటగిరీలుగా గుర్తించా మని ఆయన తెలిపారు. ఆయా గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి నాటు సారా వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు. నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఐదు నెలల లో పూర్తిగా సారాయి నిర్మూలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సాదిక్ హుస్సేన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు "మ్యాగి" సేవలు అభినందనీయం..!!

### -నేడు పదవీమరణ పొందిన అన్నమయ్య జిల్లా పోలీస్ జాగిలం మ్యాగీ

ప్రజా భూమి ,రాయచోటి



పోలీస్ జాగిలం "మ్యాగి" 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ కార్యాలయంలోని వేదిక దగ్గర "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మర్డర్లు, రేప్ లు, దొంగతనం చేసిన వారిని గుర్తించడంలో నేర్పరిగా పేరున్న జర్మన్ షెఫర్డ్ జాతికి చెందిన జాగిలం "మ్యాగి" ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ బి.మణిగండన్ ను, (ఏ.ఆర్,హెచ్.సి. 849) జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పూల మాలవేసి శాలువా కప్పి సన్మానించారు, మున్ముందు కూడా జాగ్రత్తగా "మ్యాగి ని" చూసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాగిలాలతో అనుబంధం భావోద్వేగాలతో కూడుకుని ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రశంసలు పొందడం అభినందనీయమన్నారు

## రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ :



సమాజ అభివృద్ధికి రైతుల సంక్షేమమే ప్రాధాన్యతగా తీసు కుని వారికి మౌలిక సదుపాయాలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది ఆమె తెలియపరిచారు.కడప పార్ల మెంట్ పరిధిలోని బద్వేల్,మై దుకూరు,ప్రొద్దుటూరు,పులివెందుల,కడప,కమలాపురం,జమ లమడుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం, పశువుల కు మేత అందుబాటులోకి తేవ డం,రైతులకు లబ్ధి చేకూర్చే పలు ప్రభుత్వ పథకాల అమలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని గవర్నమెట్ను హెచ్చరించారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి కేంద్ర ప్రభుత్వ పథకాల ను సమర్థవంతంగా అమలుచే యాలని కాంగ్రెస్ పార్టీ కోరుతుందిఅన్నారు.కోరుతోంది.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన వ్యవ సాయ రంగాభివృద్ధికి ఈ పథ కాన్ని సక్రమంగా అమలు చేయాలి.పర్ డ్రాప్ మోర్ క్రాప్ హార్టికల్చర్ ఆధారిత సూక్ష్మ సాగునీటి వ్యవస్థను ఆటోమే షన్ ద్వారా అమలు చేయాలి.మట్టి ఆరోగ్య కార్డు పథకం రైతులకు మట్టిలో పోషకాలు మెరుగుపరిచే వివరాలను అ%శీ% దించాలి.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రైతులకు ఆర్థిక సహాయం కల్పించే విధంగా ప థకాన్ని నిర్వాహించాలి.ప్రధాన మంత్రి కిసాన్ మాన్ధన్ యోజన రైతులకు పింఛన్ లబ్ధి అందేలాచర్యలుతీసుకోవాలి.ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజ నను వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకాన్ని సమర్థవంత ంగా అమలుచేయాలి.జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ ఆయిల్సీడ్స్ నూనె గింజల సాగును ప్రోత్సహించాలి.ఈ ప థకాల అమలుతో ఎస్సీ, ఎస్టీ రైతులు,చిన్న రైతులు,పేద రై తుల సంక్షేమం మరింత బలప డుతుందని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడుతోంది. ప్రభుత్వాం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తోంది అని ఆమె తెలియపరిచారు.

## రైతులనువిస్మరిస్తో న్న కూటమి ప్రభుత్వం

### వైసిపి పాలనలోనే రైతాంగానికి పెద్ద పీట

### వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని, రైతుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల గురించి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మిరప, మినుము, పెసర, ప్రత్తి వంటి పంటలకు కనీస మద్దతు ధర లేక కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు ప్రాంతాల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతాంగానికి పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. రైతుల పక్షపాతి వైఎస్ఆర్ తనయుడిగా ఆయన పాలనలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ల ఏర్పాటు, ఉచిత పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందించడం, ఈ క్రాప్, పంట సాయం, ఉచిత పంట భీమా, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించని పంటలకు మద్దతు ధర స్వయంగా ప్రకటించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేశామని వివరించారు. మిరపకు 24 నుండి 25 వేలు క్వింటాకు మద్దతు ధర వుండగా కూటమి ప్రభుత్వం 8 నుంచి 11 వేల వరకే ఇవ్వడంతో రైతులకు కనీసం పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల పక్షాన గుంటూరు మిర్చి యార్డ్ కు వెళ్లి ప్రశ్నిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నెపంతో కేసులు ఆయనపై, అక్కడికి వెళ్ళిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టడం, వెళ్లని మాజీ మంత్రి పేర్నీ నానిపై కూడా కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. కేసులంటే వైసిపి నాయకులు బెదరన్నారు. జగన్ ఎప్పుడు ప్రజల్లోనే వుంటూ ప్రజల తరపున పోరాడే వ్యక్తి అన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఎవరైనా మిర్చి యార్డ్ కు వెళ్లే సాహసం చేయగలరా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకత్రాటి పైకి వచ్చి రైతుల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. వైసిపి తరపున పంటల మద్దతు ధరకు వచ్చే వరకు పోరాడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్ పర్సన్ జేష్టాది శారద, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, నాగేంద్ర, పాతకోట మునివంశీధర్ రెడ్డి, వైసిపి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, మాజీ తోగటవీర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి - ఎంపిపి శేఖర్ యాదవ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




వైసిపి ప్రభుత్వంలా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము వాలంటీర్ల ద్వారా అర్హతనే ప్రామాణికంగా పథకాలు అందించిన విషయం గుర్తు చేశారు. చంద్రన్న స్వయం ఉపాధి పథకం క్రింద ప్రొద్దుటూరు మండలానికి కేవలం 112 యూనిట్లు మాత్రమే కేటాయించారని, వీటి కోసం దాదాపు 1350 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని, వీరి ఎంపిక నిష్పక్షపాతంగా జరగడం లేదని, కేవలం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కార్యాలయం నుంచి తెలిపిన వారికే అందించడం సమంజసం కాదన్నారు. దీని వలన లంచగొండితనం, పక్షపాతం, దళారీ వ్యవస్థ ఏర్పాటై ప్రజలకు సమయం, ధనం వృదా అయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే ప్రజలు ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్ నాగేంద్ర, మాజీ తోగటవీర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677